సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 07 జనవరి 2024 | పేజీలు 13

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదించుకోవాలి

- నేటి యువత భావి భారత నిర్మాతలుగా ఎదగాలి
- రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్
- అనంతపురంలో ఘనంగా జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవ వేడుకలు



# విద్యార్థులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి

అనంతపురం క్రైం/సిటీ, మేజర్ న్యూస్ :

**విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములై కీలక పాత్ర వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.**

శనివారం అనంతపురం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవకార్యక్రమం శనివారం ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్య వక్తగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ నుంచి ప్రొఫెసర్ వి.సత్యనారాయణ రాజు, గౌరవ డాక్టరేట్ పొందుతున్న మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాల వీరారెడ్డి విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ బెలగావి కర్ణాటక పాల్గొన్నారు. జేఎన్టీయూ వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ రంగజనార్ధన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

మిగతా 4లో



## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

### ఇద్దరు యువకుల మృతి

ఏం పాపం చేశాం దేవుడా !
ఉన్న ఒక కొడుకును మా మాకు దూరం చేశావు..

ఇది నీకు న్యాయమా అంటూ
బంధువుల రోదనలతో సంఘటన స్థలం



యాడికి, మేజర్ న్యూస్ : జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. సంఘటన స్థలంలో బంధువుల బోధనలు అంతా ఇంత కాదు పలువురికి కంటిత డులు ఆ యువకుల తల్లిదండ్రులు మృతదేహాలపై పడి ఓరి దేవుడా ఎంత పని చేసావ్ అయ్యా ఒక్కగాని ఒక్క కొడుకుని తీసుకుపోయావు మాకు దిక్కు ఎవరంటూ వారి రోదనలతో సంఘటన స్థలం పలువురి కంటితడులు తెప్పించాయి. సీఐ శంకర్ రెడ్డి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వివరాలు మేరకు

మిగతా 02

వంద శాతం సంక్షేమ పథకాలు అందించడానికే

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్**

**బుక్కరాయసముద్రం పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

బుక్కరాయసముద్రం/అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

దేశంలో అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంద శాతం అందించ డానికే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, డీపీఓ ప్రభాకర్ రావు, తదితరులు హాజరయ్యారు.

రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా సాధికారత కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువుగా వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూర్చేలా చూడాలన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల లక్ష్యం, 'గరీబ్ కళ్యాణ్ దేశ్ కా కళ్యాణ్' నినాదంతో సానుకూల మార్పు

మిగతా 04



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన డి.ఐ.జి, ఎస్పీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం స్థానిక జెఎన్టీయు అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## మాదిగ విద్యార్థుల మహాసభకు అనుమతిని నిరాకరించిన వీసిని సస్పెండ్ చేయాలి

### కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మాదిగ విద్యార్థుల మహాసభకు అనుమతి నిరాకరించిన వీసి రాజశేఖర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అనంతపురం కలెక్టరేట్ వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో ఉన్న మాదిగలు రాబోయే ఎలక్షన్లలో వైయస్సార్ పార్టీకి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకొని మాదిగ విద్యార్థుల మహాసభకు అనుమతి ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రంలో మాదిగల విశ్వరూపం చూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప, సీనియర్ నాయకులు కె.పి మధు, జిల్లాఅధికార ప్రతినిధి బానాసీ శీన , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పప్పూరు ఆదినారాయణ, జెసి శేఖర్ జిల్లా నాయకులు పెన్నప్పమాదిగ రెకులకుంట రామాంజనేయులు, మంజునాథ్, ఆలూరు గంగాధర,కొత్తకోట ఎర్ర స్వామి, నరసింహులు గుడిసె రామాంజనేయులు, నిషార్ మ్మద్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి,శ్యామలమ్మ, శాంతి,పద్మావతి, గుత్తి సునీతమ్మ రేకులకుంట వెంకటేశులు నాగలింగ వీహెచ్పీఎస్ పుల్లన్న. రాయదుర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు గోవింధు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారి మూలమూర్తికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు తీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం నరసింహస్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి, సతీ సమేత శ్రీవారిని భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం నరసింహ స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సత్య, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, సమస్త భక్త జనం పాల్గొన్నారు.

## శుభకార్యంకు హాజరైన బొంబాయి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో శనివారం జరిగిన ఒక శుభకార్యానికి ఎంపీపీ ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు దంపతులు హాజరయ్యారు. రూపిని హరిత మాదినేని పునీత్ కుమార్ దంపతుల నిశ్చితార్థానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకట్ నాయుడు, బ్రదర్స్ అవుకు రాజు, రామ్మోహన్, తిరుపతితో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కార్యకర్తకు నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం సొరకాయల పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త వడ్డే కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రజానాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి కృష్ణమూర్తి అని, ఆయన లేని లోటు పార్టీకి తీరదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవులు నాగేశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం పి ఆర్ పల్లి గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మీనారాయణ విజయలక్ష్మి దంపతుల కుమారుడు సునీల్ 25 అదే గ్రామానికి చెందిన కురుబ శ్రీరాములు షేక్ అమ్మ దంపతుల కుమారుడు మోహన్ 24 స్నేహితుల కాగా శనివారం హీరో హెూండా 54 25 ద్విచక్ర వాహనం నెంబర్ గల యూనికాన్ వాహనంపై తాడిపత్రికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన పిఆర్ పల్లి కు వస్తుండగా రాయల్ చెరువు జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఓవర్టేట్ చేయడంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాయి. ఈ సంఘట నలో ఆ ఇద్దరు యువకులు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు ద్విచక్ర వాహనం నడుపుతున్న మోహన్ తలలోని భాగాలు చిట్లిపోవడం తో పలువురి మనసు గాయపడిందని



చెప్పవచ్చు సిఐ ఎస్ఐ పలువురు సంఘటన స్థలానికి చేరుకొని వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాలకు పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం పిఆర్ పల్లి గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితులు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మోహన్ స్వగ్రామంలో వ్యవసాయ పనులు చేసుకునేవాడని సునీల్ విజయవాడలో ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేసేవాడని బంధువులు తెలిపారు. ఏది ఏమైనా చనిపోయిన ఇద్దరు వారి వారి కుటుంబాల్లో ఏకైక సంతానం కావడం ఆ గ్రామంలో విషాద చాలని చెప్పవచ్చు.

## ఎస్మా చట్టం, జిఓ నెంబర్ 2ను రద్దు చేయాలి



### - అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షరాలు గోవిందమ్మ

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** 26వ రోజు అంగన్వాడి వర్కర్లు సమ్మెలో భాగంగా హీరేహాల్ మండల కేంద్రంలో సమ్మెను యధావిధిగా కొనసాగించారు. మధ్యాహ్నం భోజనాలను ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆరుబయట కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించకుండా శనివారం బెదిరింపులకు పాల్పడడం ఎస్మ ప్రయోగిస్తాం అని జీవో నెంబర్ 2 విడుదల చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అయ్యా మా సమస్యలు పరిష్కరించండి అని గత 26 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా ఈ సమ్మెను అణిచివేయడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేయడం చాలా దుర్మార్గం. మీరు ఎంత నిర్బంధ విధించిన మా సమస్యలు పరిష్కరించకపోతే మా సమ్మె విరమించే ప్రసక్తే లేదు. ప్రధానమైన డిమాండ్లు ఏమైతే ఉన్నాయో పరిష్కరించండి అప్పుడు మా సమ్మెను విరమిస్తాం. లేనిపక్షంలో మా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రూప, అనురాధ, లలిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున, మండల అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొన్న సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థికి గవర్నర్ సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థి సాకేదర్శన్ తేజను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం సన్మానించారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ క్రీడల్లో ఆసమాన ప్రతిభ కనబరిస్తున్న సాయి దర్శన్ తేజకు శాలువా కప్పి మెమెంటో అందజేసి సన్మానించారు. విద్యార్థి సాయి దర్శన్ తేజ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వసతి పొందుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14 నుంచి 18 వరకు జమ్మూ కాశ్మీర్ లో జరిగిన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో అండర్ 14 జూడో 25 కేజీల విభాగంలో సాయి దర్శన్ తేజ పాల్గొన్నాడు. గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థి సన్మానం అందుకోవడంపై సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు, డిఈవో నాగరాజు, ఇతర అధికారులు అభినందించారు. ఎక్కడో గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నా వసతులను సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో విద్యార్థి దర్శన్ తేజ పాల్గొనడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో దర్శన్ తేజ రాణించాలని వారు ఆకాంక్షించారు.

## వైసిపి సీనియర్ నాయకులు శివరాం రెడ్డి కుమారుడు మృతి...

### నివాళులర్పించిన మెట్టు విశ్వనాథ్‌రెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండలం పరిధిలోని ఎం హనుమాపురం గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, శివరాం రెడ్డి కుమారుడు స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలియగానే ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తనయుడు, మెట్టు విశ్వనాథ్ రెడ్డి శివరాం రెడ్డి కుమారుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎర్రగుంట వెంకట్ రెడ్డి, రాయదుర్గం నాలుగవ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, నాగలాపురం అంజిరెడ్డి, కల్యం చిత్రయ్య మరియు వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు అన్నదాన కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక కమలపాడు రోడ్డులో ఉన్న అనాధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరానికి చెందిన జానపాటి మోహన్ రెండోసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక కావడంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు స్నేహితుడు సోమశేఖర్ తెలిపారు.

## గడ్డివాముల దగ్ధం... లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చింతల పల్లె గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో గొల్ల లక్ష్మయ్య, పుల్లారెడ్డికి చెందిన నాలుగు గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఇది తెలుసుకున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం సాయంత్రం ఆ గ్రామానికి చేరుకుని ఆ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందని ట్రాన్స్కో వారికి పోలీసు వారికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ప్రమాదం జరిగిన సంఘటన బాధాకరమని లక్ష లక్ష రూపాయలు నగదును ఆ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కేజీబీవీ సబ్జెక్టు టీచర్లకు శిక్షణ కార్యక్రమం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

అనంతపురం జిల్లాలోని కేజీబీవీలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి పంచతంత్ర పేరుతో ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జే. వరప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచతంత్ర ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆదివారం బుక్కరాయ సముద్రం కేజీబీవీలో ఉదయం 10 గంటలకు నాలుగు సబ్జెక్టు టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ శిక్షణకు జిల్లాలోని ప్రతి కేజీబీవీ ప్రిన్సిపాల్, ఒక్కొక్క కేజీబీవీ నుంచి నలుగురు సి ఆర్ టి లు (గణితం ,ఫిజికల్ సైన్స్ ,నాచురల్ సైన్స్, ఇంగ్లీష్) లు పాల్గొంటున్నారని తెలిపారు.

# ఒంటికాలుపై అంగన్వాడీ వర్కర్స్ నిరసన



రాయదుర్గం టౌన్ న్యూస్ : తమ సమస్యలను తక్షణ పరిష్కరించాలని రాయదుర్గం పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు అంగన్వాడీలు ఒంటి కాలు పై నిల్చుని వినూత్న రీతిలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాధమ్మ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కి 26వ రోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదన్నారు. తామేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు.సీఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చమని కోరుతున్నామ న్నారు..తమ సమస్యలు పరిష్కరించేంతవరకు తగ్గేదేలే అని హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీ వర్కర్స్ పడుతున్న బాధలు కష్టాలు కనిపించడం లేదా అంటూ ఆవేదన చెందారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు.అంగన్వాడి వర్కర్స్ నిరవధిక సమ్మెలో బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొని నిరసనలు తెలుపుతున్న ఈ ప్రభుత్వం చూసి చూడనట్టుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇప్పటికైనా తాము పడుతున్న కష్టాలు బాధలు నుండి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన



పరిగి, మేజర్ న్యూస్ : మండలంలోని కాలువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి మహర్షి విగ్రహప్రతిష్ఠను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు జ్యోతులతో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ, బికే పార్థసారథి, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు శివశంకర్, సవితమ్మ, అంబిక లక్ష్మీనారాయణ, కేటీ శ్రీధర్, గ్రామ సర్పంచ్ సాకమ్మ, ఎంపీటీసీ చిక్కన్న, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజేత ఆసుపత్రి ప్రారంభోత్సవంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ముష్టూర్ భాస్కర్ ఆహ్వానం మేరకు విజేత హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతకల్లు మాజీ శాసనసభ్యులు కోట్రికే మధుసూదన్ పాల్గొని అందులో అత్యవసర చికిత్స విభాగం ఐసీయూ విభాగాన్ని ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా ధన సమృద్ధి కోఆపరేటివ్ బ్యాంకు ప్రారంభోత్సవంలో పాల్గొని భాస్కర్‌కు మరియు వారి భాగస్తులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు కోట్రికే మధుసూదన్ పలకరించడానికి గుంతకల్లు వివిధ గ్రామాల నుండి ప్రజలు అభిమానులు చాలామంది వచ్చారు.

# జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలి

### - ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని, నిరంకుశ, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని, జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు అండగా ఉందాం రైతులకు, కూలీలకు విజ్ఞప్తి. అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని ఎపి రైతు సంఘం జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది. తక్షణమే జివో ను ఉపసంహరించి, వారితో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మె పై ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం, ఈ ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ వైఖరికి నిదర్శనమన్నారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 'ఎస్మా'ను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడంఅత్యంత దుర్మార్గం, న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరం, రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నది. మాట తప్పను,మడమ తిప్పను నా అక్కచెల్లెలు అని మాట్లాడే ప్రభుత్వ నేతలు ఎస్మా ద్వారా ఆ అక్కచెల్లెల గొంతు నొక్కాలని చూస్తే పర్యావసానాలు కూడా తీవ్రంగానే వుంటాయన్నారు. ప్రభుత్వ నియంతృత్వ వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా నిలబడవలసిందిగా రైతులు కూలీలు ప్రజలను కోరారు.

### నేడు ఉరవకొండలో... సామాజిక సాధికార

# బస్సు యాత్ర బహిరంగ సభ

### నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు

**ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ మండల కేంద్రం ఉరవకొండలో వైకాపా ఆధ్వర్యంలో నేడు ( ఆదివారం ) నిర్వహించ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ కు సంబంధించి వివరాలను వెల్లడించారు. తొలుత మధ్యాహ్నం 1 గంటకు సత్యం కన్వెన్షన్ హాల్లో పలువురు సామాజిక సేవకులు, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులతో ముఖాముఖి సమీక్ష ఉంటుందని చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ గడియారం స్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బస్సు యాత్ర కొనసాగుతుందని తెలిపారు. అక్కడ దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని చెప్పారు. అనంతరం పాత బస్టాండు ప్రాంగణంలో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి ఉషశ్రీ చరణ్, మాజీమంత్రి శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎంపీ తలారి రంగయ్య, నియోజకవర్గ పరిశీలకులు వాసు, శాసనసభ్యులు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి కోరుతున్నట్లు తెలిపారు.

# అంగన్ వాడి అక్కచెల్లెమ్మలపై ఎస్మా ప్రయోగం తీవ్రమైన చర్య

### మాట ఇవ్వడం మడమ తిప్పడం మీ నైజమని నిరూపించారు - డా పత్తి హిమబిందు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గత 20 రోజులుగా అంగన్వాడీలు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటంపై ప్రభుత్వం అణచివేసే ధోరణిగా వ్యవహరించడం తీవ్రమైన చర్య అని తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమ బిందు తీవ్రంగా ఖండించారు. గత 26 రోజులుగా ఏకధాటిగా కొనసాగుతున్న సమ్మెపై ప్రభుత్వం చర్చించాల్సింది పోయి ఇలాంటి చర్యలు తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డాక్టర్ పత్తి హిమ బిందు డిమాండ్ చేశారు. జీతాలను తగ్గించి ఇవ్వడం పై డాక్టర్ పత్తి హిమబిందు విస్మయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2 ను ఉపసంహరించుకొని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే శాంతియుతంగా జరుగుతున్న ఉద్యమం ప్రభుత్వ చర్యతో తీవ్ర రూపు దాలిస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అప్పటికి వారి సమస్య తీరకుంటే, టీడీపీ ప్రభుత్వం వారి డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకుంటుందని డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే జీవో ఉపసంహరించుకొని అంగన్వాడీలను చర్చలు ఆహ్వానించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.






### అనంత అర్బన్ పంచాయతీలో

# పండుగల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఓటెయ్యండి.**

**జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందాం.**

**పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో ఆనందం నింపడానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగానే వైఎస్ఆర్ పింఛన్లు కానుక రూ.3 వేలకు పెంచారని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీలో నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడీవో వై.పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి హి దయాతుల్లా వెంకట రెడ్డి ఫంక్షన్ హాల్ లో పింఛన్ల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు వికలాంగులకు ప్రతి సంవత్సరం రూ.250 పెంచుతూ పింఛన్ ను రూ.3 వేలకు పెంచుతానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు రూ.3 వేలకు పెంచి మాట తప్పని మడ మతిప్పని నాయకుడిగా నిలిచారన్నారు. గత టిడిపి హయాంలో పెన్షన్లు కేవలం 1000 రూపాయలు ఇచ్చేవారని కానీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పింఛన్లను 2000 పెంచి ప్రతి సంవత్సరము రూ.250 చొప్పున పెంచుతూ ఈ ఏడాది పింఛను రూ 3 వేలు పింఛన్ దా రులకు అందడం జరుగుతుందన్నారు. టిడిపి పాలనలో రుద్రంపేట పంచాయతీకి 1086 పింఛన్లు మాత్రమే పంపిణీ చేసేవారని కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత 55 నెలల్లో వాటిని రెట్టింపు చేయడంతో పాటు మళ్లీ ఇప్పుడు నూతనంగా 44 పింఛన్ల మంజూరు చేసి పింఛన్ దా రులకు అందివ్వడం జరుగుతుందన్నారు. టిడిపి పాలనలో నూతన పింఛన్లు రావాలంటే ఎవరైనా మరణిస్తే తప్ప నూతన పింఛన్లు వచ్చేవి కాదని అది కూడా జనాభాగం కమిటీ సభ్యులు చెప్పిన వారికే పింఛన్లు వచ్చేవని కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎవరి సిఫారసులు లేకుండా అర్హత ఉంటే చాలు కులం మతం పార్టీలో చూడకుండా సచివాలయ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందన్నారు. రుద్రంపేటలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కోసమే రూ.38 కోట్ల వరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పంచాయతీలో రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రేషన్ డీలర్లు సక్రమంగా ప్రజలకు రేసిన బియ్యం పంపిణీ చేయాలని సక్రమంగా పంపిణీ చేయకపోతే ప్రజలు నాకు ఫోను చేయాలన్నారు.వచ్చే ఎన్నికలలో అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. మంది చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే మన జీవితాలు బాగుపడతాయన్నారు. అనంతరం పింఛన్దారులకు పింఛన్లు పంపిణీ చేసి, సీఎం చిత్రపటానికి పింఛన్దారులు నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జడ్పిటిసి చంద్రకుమార్, ఎంపీటీసీలు వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులు వాలంటరీ లో పింఛన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి



మాట్లాడుతున్న వీసీ







మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్ర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి, ఉన్నత విద్య మండలి సలహాదారులు ఆలూరు సాంబశివరెడ్డి, జేఎన్టీయూ రెక్టర్ ప్రొఫెసర్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి. శశిధర్, గవర్నర్ భద్రతాధికారి వెంకట రామాంజనేయులు, అలాగే అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంత సాహితీ, వివిధ కళాశాలలకు చెందిన యాజమాన్య ప్రతినిధులు, అవార్డు గ్రహీత విద్యార్థులు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ఈరోజు విశ్వవిద్యాలయ విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నేటి యువత భావిభారత నిర్మాతలుగా ఎదగాలని గవర్నర్ పేర్కొన్నారు. పట్టుదల కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం విద్యార్థుల మేధో సంపత్తి వికాసం ఉపాధి భవితకు వెలుగును ఇస్తూ నూతన సాంకేతిక ఆవిష్కరణలు పారిశ్రామిక, విప్లవాత్మక మార్పులకు నాందిగా నిలుస్తున్నట్లు తాను విశ్వసిస్తున్నానని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో ఒక కుగ్రామంగా సాంకేతిక రంగం కూడా చేదోడుగా నిలుస్తుందని గవర్నర్ అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన మూడు అంతస్తుల అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను వర్చువల్ విధానంలో గవర్నర్ ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ తరఫున ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు.

అంతకుముందు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన యూనివర్సిటీ అభివృద్ధి ఇతర కార్యకలాపాల గురించి వివరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు జరుగుతున్న స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా మొత్తం 86142 మంది విద్యార్థులకు డిగ్రీలు, 2021 -22 మరియు 22 - 23 విద్యా సంవత్సరమునకు గాను 71 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు 67 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బంగారు పతకాలను అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే 68963 మంది విద్యార్థులకు అండర్ గ్రాడ్యుయేట్ , 15 8 0 5 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 11 0 9 డాక్టర్ ఆఫ్ ఫార్మసీ మరియు 265 మంది విద్యార్థులకు పిహెచ్డి 1042 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ఈ సందర్భంగా అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాసటగా తీర్చి దిద్దుతున్నామని, బోధన తదితర ఉద్యోగ సిబ్బంది అంకితభావంతో తమ విధులను నిర్వర్తిస్తూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఎంతగానో పడుతున్నారని తెలిపారు.

అనంతరం ముఖ్య వక్త ప్రొఫెసర్ వి.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ముఖ్యంగా తన వ్యక్తిగత జీవితంలో 19 56 సంవత్సరంలో ఇంజనీరింగ్ చదువులు ప్రారంభించే సమయానికి అనంతపురం, కాకినాడలోని ఇంజనీరింగ్ కళాశాలలు తాను కలలుగన్న విద్యాసంస్థలని తెలిపారు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మినహా ఆంధ్ర ప్రదేశ్ లో అవి రెండు మాత్రమే ఇంజనీరింగ్ కళాశాలలని, 1955లో ప్రారంభమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరిట్ ఆధారంగా రెండు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ కు అర్హత సాధించగా ఆ సమయంలో కనీస అవసరాలు ఉండడంతో వేచి ఉండాల్సిందిగా కోరారు. ఈ ప్రయాణంలో మీలాంటి ప్రతి ప్రతి ఒక్కరికి కీలకమైన పాత్ర ఉంటుందని గవర్నర్ తెలిపారు. 2040 నాటికి అభివృద్ధి చెందిన దేశం వైపు భారత దేశ ప్రయాణం నీరు, విద్యుత్ ,రోడ్లు,భవనాలు, రైల్వేలు ,ఓడరేవులు, కమ్యూ నికేషన్లు ,ఉక్కు, సిమెంటు లోహాలు, ఆటోమొబైల్స్ మరియు ఇతర తయారీ వంటి మౌలిక సదుపాయాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు చాలా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అయితే సివిల్, మెకానికల్ ,ఎలక్ట్రానికల్, ఎలక్ట్రికల్ ,కెమికల్ మరియు విభాగాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆర్థిక అభివృద్ధిలో పురోగతికి పెద్ద నష్టం కలిగించే ప్రమాదం ఉందని గ్రహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సృజనాత్మకతతో నైతిక విలువలను అలవర్చుకోవాలని ముఖ్యంగా సాంకేతిక విజ్ఞానం, శాస్త్రీయ ,సామాజిక మరియు ఆధ్యాత్మిక పురోగతిని పెంపొందించుకోవాలని సూచించారు. చదువును కొనసాగించే క్రమంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావద్దని, భౌతికంగా కష్టపడడం సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సమాజ సేవ దృక్పథం అంకితభావం లాంటి విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని తెలిపారు.

### వంద శాతం సంక్షేమ పథకాలు అందించడానికే

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర







మొదటి పేజీ తరువాయి

ద్వారా పౌరులను శక్తివంతం చేయడం, పేదలకు సేవ చేయడం మరియు సమాజంలోని అట్టడుగు వర్గాలను గౌరవించడం, ప్రాథమిక మౌలిక సదుపాయాలను సృష్టించడం అన్నారు. పేదలు, దేశంలోని 80 కోట్ల మందికి పైగా పౌరులకు ఆహార భద్రత కల్పించడం, బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడం మరియు హక్కులను కాపాడడం, దివ్యాంగులకు సాధికారత కల్పించడం, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి హామీ ఇవ్వడం, గృహాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒకసారి ఇలా అన్నారుని "ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ కావచ్చు, లేదా పేద ప్రజలకు విద్యుత్, నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించే పథకాలు, ఇవన్నీ అట్టడుగు స్థాయిలో విప్లవాన్ని తీసుకువచ్చాయి. ఈ పథకాలు గౌరవం మరియు భద్రతా భావంతో దేశంలోని పేదలలో అత్యంత పేదవారు" అని అన్నారు. అర్హత ఉన్నవారికి ప్రయోజనాలు విస్తరించబడా యని, ప్రధానమంత్రి స్వానిధి కార్యక్రమం కింద వీధి వ్యాపారులకు పూచీకత్తు రహిత రుణాలు, నైపుణ్యం కలిగిన వారికి రూ.3 లక్షల వరకు తాకట్టు రహిత రుణాలు అందించబడతాయన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ ఖర్చులు తగ్గించడం, విత్తనం నుంచి మార్కెట్ వరకు రైతులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాటలను ఇక్కడ గుర్తు చేసుకోవడం సముచితమని, మా ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, రైతులకు 3 సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ.6000 విడుదల చేయబడుతుంది, ఇప్పటి వరకు 11.8 కోట్ల మంది రైతులు లబ్ధి పొందారు. చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ కింద పంట నష్టం లేదా నష్టానికి ఆర్థిక సహాయం అందించబడుతుం దన్నారు.ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల నష్టం లేదా నష్టానికి మద్దతు ఇవ్వడం, పీఎం కిసాన్ లబ్ధిదారులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయబడతాయన్నారు. భారతదేశం 100వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే 2047కి వచ్చే 25 సంవత్సరాలకు ముందున్న 'అమృత్ కాల్' యొక్క స్వర్ణ దశలోకి మేము ఇప్పుడు ప్రవేశించాము. 'అమృత్ కాల్' లక్ష్యం పౌరుల శ్రేయస్సును మెరుగుపరచడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అంతరాన్ని తగ్గించడం మరియు ప్రజలలో ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించడమేనన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా దశాబ్దంలో మనదేశం ఎదిగే పరిస్థితి ఉందన్నారు. 2047 వ సంవత్సరానికి ఖచ్చితంగా భారతదేశమే ప్రపంచంలో అగ్రదేశంగా ఉండాలనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశం అన్నారు. దేశంలోనే అనంతపురంకి రెండవ కిసాన్ రైలు కేటాయించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వచ్చే అకాడమిక్ నుంచి సెంట్రల్ యూనివర్సిటీ ఇక్కడ శాశ్వతంగా ప్రారంభమ వుతుందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను జిల్లాలో అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాల మేరకు సంక్షేమ పథకాల వివరాలను ప్రజలందరికీ తెలియజేసి అర్హులై మిగిలిపోయి ఉండిన లబ్ధిదారులందరికీ కేంద్ర పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని 2023 నవంబర్ 24న ప్రారంభించడమైనదన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 6 ప్రచార వాహనాల ద్వారా 409 గ్రామ పంచాయతీలలో, 44 వార్డులలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దాదాపు రెండు లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించుకుంటున్న హెల్త్ క్యాంపులలో దాదాపు 56,000 మంది ప్రజలు వివిధ ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన ఏర్పరచుకుంటున్నారన్నారు. జిల్లాలో ఆయుష్మాన్ భారత్ ద్వారా దాదాపు 6.15 లక్షల కుటుంబాలకు ఆరోగ్య భీమా కల్పించడం జరిగిందన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పిఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ, జన్ ధన్ యోజన, జీవనజ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు చేస్తున్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలందరికీ ఇల్లు అందించే కార్యక్రమం చేస్తున్నారన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల వారికి, పేదలందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నా రు.శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శింగనమల నియోజకవర్గంలో నిర్వహించడం గర్వకారణం అన్నారు.అంతకుముందు రాష్ట్ర గవర్నర్ ఐయుసి వ్యాన్ ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, ఆధార్ సేవా కేంద్రం, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, స్వమిత్వ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జల్ జీవన్ మిషన్, తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఏర్పాటుచేసిన 13 స్టాల్స్ ను గవర్నర్ సందర్శించి ఆయా పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధి పొందిన పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలు తెలిపారు. తదనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన రైతు జి.జనార్ధన్ రెడ్డి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఎన్.జానకమ్మ, ఆయుష్మాన్ భారత్ కింద ఎన్.పరంధామ, క్రీడల కింద సాకే దర్శన్ తేజలను శాలువా, మెమొంటో, పుష్పగుచ్ఛం అందించి రాష్ట్ర గవర్నర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం విన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిఎంహెచ్వో డా.ఈబి.దేవి, డిఈఓ నాగరాజు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఎల్డిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## నేడు పుట్టపర్తికి మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి నేడు మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ రానున్నట్టు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు బెంగళూరు విమానాశ్రయం నుంచి రహదారి మార్గం గుండా జస్టిస్ ఎన్వి రమణ నాలుగు గంటలకు పుట్టపర్తికి చేరుకోనున్నారు. సత్య సాయి బాబా మహాసమాధి దర్శనం అనంతరం రాత్రికి పుట్టపర్తిలో బస చేస్తారన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు తిరిగి మరొకసారి సత్యసాయి బాబా మహా సమాధిని దర్శనం చేసుకుంటారని, 10 గంటల నుంచి 10:45 వరకు ప్రశాంతి నిలయంలో ఐఏఎస్ మరియు ఐపీఎస్ అధికారులతో జస్టిస్ ఎన్వి రమణ భేటీ అవుతారన్నారు. 11 గంటలకు పుట్టపర్తి నుంచి రహదారి మార్గం గుండా బెంగళూరు విమానాశ్రయానికి వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

## మాట తప్పని.. మడమ తిప్పని నేత జగనన్న

• సంక్షేమ పథకాల రథసారథి • అవ్వాతాతల ముఖాలలో చిరునవ్వులు
• మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే

### కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బొంతా మాధవీలత



**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** మాట తప్పని,మడమ తిప్పని నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొత్తపల్లి ఎంపీటీసీ బొంతా మాధవీలత తెలిపారు. శనివారం పి. కొత్తపల్లిలో పెంచిన పించన్లను అవ్వా తాతలకు అందజేశారు. ఈ సందర్బంగా ఆమె 'సూర్య'తో మాట్లాడుతూ సంక్షేమ పథకాల రథ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, అవ్వా తాతల ముఖాలలో ఆనందం చూడాలన్న సంతోషంతో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఫించన్లు పెంచి అందజేస్తుండడంగర్వించదగ్గ విషయామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పాదయాత్ర సందర్బంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, వారు పడిన కష్టాలను గుర్తించి, నేను విన్నాను.. నేను ఉన్నాను.. నినాదంతో ఏమైతే హామీ ఇచ్చారో ఆ హామీలను తూ.చా. తప్పకుండా అమలు చేస్తున్న ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు పరిచారని లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో వివిధ రంగాలలో ప్రథమ స్థానాలలో నిలుస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నప్పటికీ వారి విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న ఘనత సీఎంకే దక్కుంతుదన్నారు.

## కందికుంట ఆత్మీయ పలకరింపు

### వలిసాబ్ రోడ్డులో స్థానికులతో కలిసి 'చాయ్' సేవించిన కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** హుషారుగా.. సరదాగా.. శనివారం పట్టణంలోని వలిసాబ్ రోడ్డులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ గడిపారు. తజ్ముల్ స్టాల్‌లో స్థానికులతో కలిసి 'చాయ్' సేవిస్తూ.. ఆత్మీయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. కందికుంట రాకతో స్థానికులు అక్కడికి చేరుకొని ఆయనను పలకరించారు. సరదాగా.. హుషారుగా.. స్థానికులతో కలిసి 'చాయ్' సేవించడంపై వలిసాబ్ రోడ్డు వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## శబరిమలై బయలు దేరిన అయ్యప్ప మాలధారులు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లో అయ్యప్పమాల దారు లు మండల దీక్ష పూర్తి చేసిన స్వాములు శనివారం శబరిమల అయ్యప్ప దర్శనం కోసం నల్లగుట్ట శ్రీ ఆంజనేయస్వామి గుడి నుండి ఇరు ముడిలతో గురు స్వామీ రోద్ధం మనోహర్ రెడ్డి నేతృ త్వంలో పూజా కార్య క్రమాలు నిర్వ హించి బయలుదేరారు. దారి గుండా అయ్యప్ప నామాన్ని భక్తిశ్రద్ధలుతో జపిస్తూ ముందు కు సాగారు. కార్యక్ర మంలో స్వాములు మణికంఠ, చర్విత, అశోక్, బాబు, ఓబు లేసు, బొండాల రమేష్, ప్రిన్స్, జీయో మహేష్, తదితరులున్నారు.

## వదాన్య ప్రతిభా పురస్కారాలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు వదాన్య జన సొసైటీ జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలలో పదవ తరగతి విద్యార్థినిలు జి పుష్పావతి 8 వ ర్యాంకు యశస్విని 14వ ర్యాంక్ లతో ఉత్తమ ప్రతిభ కనబరిచి నగదు బహుమతి అందుకున్నారు డిసెంబర్ నెలలో కొత్తచెరువు పరీక్ష కేంద్రంగా జరిగిన ఈ పోటీ పరీక్షలకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 2000 మంది విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు విద్యార్థినిల ప్రతిభ పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన మాట తప్పని జగనన్న

### ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేసి ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి మన జగనన్న అని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రములోని వెలుగు కార్యాలయంలో పెంచిన పింఛ న్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అదితిగా పాల్గొన్నారు. ఎంపీపీ రమణా రెడ్డి, కన్వీనర్ హైదర్వలి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన మాట ఏనాడు తప్ప లేదని, చెప్పినది చెప్పి నట్టుగా చేయడమే కాకుండా చెప్పినటు వంటి హామీలను కూడా అమలు పరచ డం జరిగిందన్నారు. అవ్వ,తాతల వికలాంగుల, వితం తువుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా నేడు పింఛన్ పంపిణీలో మరో రూ.250 రూపాయలు పెంచుతూ రూ.3000 రూపాయలను అందజేయడం జరుగు తున్నదన్నారు. 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దనే పింఛన్ అందజేస్తు న్నారని, గతంలో ఇటు వంటి పరిస్థితి ఎన్న డూ లేదన్నారు. ఏనా డుకూడా వివక్షత అన్న పదంకు చోటు ఇవ్వ కుండా అర్హతకలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగు తున్నదన్నారు. ఇంత పెద్దఎత్తున గతంలో ఎన్నడూ కూడా కార్యక్రమాలు చేపట్ట లేదని, చంద్రబాబు నాయుడు అధికా రంలోకి వచ్చేందుకు గతంలో తప్పుడు వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన తర్వాత వాగ్దానాలను తుంగలోకి తొక్కా రన్నారు. జగనన్న ఎప్పుడూ కూడా తాను చెప్పిన మాటను మరు వలేదన్నారు. నిరం తరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి పాటు పడుతున్నారని, వారికి రాబోవు రోజుల మనందరి అండదం డలు ఉండా లన్నారు. ఎంపిడిఓ శకుంతల, సింగల్ విండో ప్రెసిడెంట్ జయ చంద్రా రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచ్ పంచర త్నమ్మ, సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, ఎంపీటీసిలు సూమి యా, లక్ష్మి, నరసిం హారెడ్డి, రమణా రెడ్డి, నాసు నరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగబూ షణం, సింగల్విండో డైరెక్టర్ ఆదిమూర్తి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, జేఏసి కన్వీనర్ రాజశేఖర్, ఆనంద్ రెడ్డి, నాగ భూషణం, యుగంధర్ రెడ్డి ,పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భావి తరాలకు

# బంగారు బాటలు వేయండి..

### విద్యార్థులకు పి.మస్తాన్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మహమ్మదాబాదు పి.మస్తాన్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఇన్ చార్జ్ ప్రధానోపా ధ్యాయులు ఏ. శ్రీనాథ్ అధ్యక్షతన విద్యా ర్థులకు బహుమతులు పంపిణీ కార్యక్రమాన్ని మస్తాన్ రెడ్డి మెమో రియల్ ట్రస్టు సభ్యులు పి. విశ్వనాథ రెడ్డి, పి. నాగార్జున రెడ్డి చేతులు మీదుగా జరిగింది.162 మంది విద్యా ర్థులకు నగదు ప్రోత్సా హక బహుమతులను అందజేశారు.గత విద్యా సంవత్సరంలో 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు వివిధ సబ్జెక్టుల్లో, వివిధ తరగతులలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అలాగే వివిధ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహు మతులు అందజే సినట్లు పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపా ధ్యాయుడు శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లా డుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా ఆసక్తిని పెంచి వారిని ప్రోత్సహించడానికి ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మస్తాన్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా వుందన్నారు.అంతేకాదు విద్యార్థులు చదువుకోవడానికి మస్తాన్ రెడ్డి ట్రస్టు ఏమి కావాలన్న ముందుంటుందన్నారు.విద్యార్థులు కూడా ఇప్పటి నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని ఆ లక్ష్యాన్ని చేరుకో వడానికి కృషి చేయా లన్నారు. బాగా కష్ట పడి చదివి ఉన్నతస్థా యికి ఎదిగినప్పుడే మీ తల్లిదండ్రులకు,చదువు నేర్పిన గురువులకు మీరు ఇచ్చే గొప్ప బహుమతి అవుతుం దన్నారు. కావున మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు శ్రీనాథ్, కృష్ణమోహన్, రవీంద్ర, రామంజు లు, వెంకట రమణ, ఆంజనే యులు, నాగరాజు, సిరాజున్నిసా, రామాంజి నేయులు, చెన్నకేశవ,విద్యార్థులు తల్లదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాయనిపల్లి క్రాస్ వద్ద బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్బాబు,జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ శనివారం ఉదయం పరిశీలించారు.రానున్న పార్లమెంట్, శాసన సభ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కు సంబందించిన కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ భవనాల్లో ఎలాంటి ఏర్పాటు చేయాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆరా తీసారు.రెవెన్యూ సిబ్బంది,పోలీసు సిబ్బంది వీరి వెంట ఉన్నారు.



## వేలం పాట

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ గాంచిన పుణ్య క్షేత్రం పాలపాటి దీన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆలయం యందు శని వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రావణ మాసం మినహా బొమ్మలు విక్రయం చేసే హక్కు ను పొందుటకు అలయ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిం చారు. ప్రభాకర్ రూ 55 వేలుకు హక్కు లను పొందారు. కార్య క్రమంలో ఆలయ ఈవో రామాంనేయులు, ఇన్స్పెక్టర్ నరసిం అలయ అర్చకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో విద్యుత్ పనులు వేగవంతం..

### పనులను పరిశీలించిన డీఈఈ భూపతి..

**లేపాక్షి మేజర్ న్యూస్ :** చాలా రోజులుగా సమస్యగా ఉన్న విద్యుత్తు లైన్ మార్పిడి పనులు రాష్ట్ర మంత్రి పెదిరెడ్డి రామంచంద్రరెడ్డి ఆదేశాలతో లేపాక్షిలో 11 కేవీ విద్యుత్ లైన్ పనులు వేగంతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే హిందూపురం డివిజన్ డిఈఈ భూపతి, స్థానిక ఏఈ వెంకటేశులు శనివారం సాయంత్రం పనులను పరిశీలించారు. లేపాక్షి సబ్ స్టేషన్ నుండి చిలమత్తూరుకు వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ సుమారు 200 ఇళ్ల మీద పోతు విద్యుత్ ప్రమాదాలు తరుచు జరుగుతుండేవి. అయితే స్థానిక సర్పంచ్ ఆదినారా యణ, వైస్ ఎంపిపి అంజినరెడ్డి, మైనార్టి నాయకుడు నిస్సార్లు నాయకురాలు మధుమతిరెడ్డికి తెలియ జేయగా ఆమె పెదిరెడ్డి రామచంద్రరెడ్డి దృష్టికి తీసికెళ్ల సమస్య పరిష్కరించారు. అయితే రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని, భవిష్యత్లో ప్రమాదాలు జాతీయ రహదారి పక్కన నుండి లైన్ వేస్తున్నామని డిఈ పేర్కొన్నారు.

# నిరుద్యోగులను ముంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే!!

**- తెలుగు యువత నాయకుల ధ్వజం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశాల మేరకు హిందూపురం పార్లమెంటు తెలుగు యువత నాయకులు ఆధ్వర్యంలో శనివారం గోరంట్ల పట్టణం తెలుగు యువత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులను మోసం చేశారని అలాగే గత టీడీపీ పాలనలో రెండు సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 18 వేల ఉద్యోగాలు అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ, బ్రాహ్మణ కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ కింద రుణాలను మంజూరు చేసి స్వయం ఉపాధి కల్పించారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రుపాయి కూడా ఇవ్వకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే వందలకొద్దీ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధి కల్పించ లేకపోయారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేశారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక గత



నాలుగేళ్లలో 21,571 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి గద్దె దింపాలని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. జాబు రావాలంటే బాబు రావాలి అనే నినాదంతో వైసీపీ పార్టీ నీ బుస్తాపితం చేస్తామని తెలుగు యువత నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ యాదవ్, పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, కురబ శ్రీధర్, మరియు మల్లాపల్లి నవీన్, మణిశేకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం లేని ధర్మవరాన్ని నిర్మించడమే లక్ష్యం

**-పాదయాత్రలో నా వద్దకు వెళ్లకూడదని బెదిరిస్తున్నారులి**
**-పాదయాత్ర సందర్భంగా నిప్పులు చెరిగిన పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్** రౌడీయిజం లేని ధర్మవరాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా మూడవ రోజు శనివారం ఆయన పలు కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. 32 వ వార్డు పరిధిలోని సత్యసాయి నగర్ లో ఉన్న అన్నపూర్ణేశ్వరి దేవాలయం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి గిర్రాజు కాలనీ, దుర్గా నగర్, సుందరయ్య నగర్, ప్రియాంక కాలనీ, లక్ష్మీ చెన్నకేశవపురం, 25వ వార్డు ఇందిరమ్మ కాలనీ వరకు పాదయాత్ర సాగింది. మొత్తం ఎనిమిది వార్డుల్లో మూడవరోజు పాదయాత్ర జరిగింది. పాదయాత్రలో ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ రోడ్డు సమస్యలతో పాటు అభివృద్ధికి సంబంధించిన కొన్ని విషయాలను శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు సంబంధించిన సుమారు నాలుగు కోట్ల రూపాయల డబ్బును పక్కదారి పట్టించినట్లు శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా గార్మెంట్స్ పరిశ్రమ స్థాపన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో రాప్తాడులో జాకీ పరిశ్రమను తీసుకొస్తే అక్కడ స్థానిక పరిస్థితుల కారణంగా వెనక్కి వెళ్లిపోయిందని ధర్మవరంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో పనిచేస్తామన్నారు. మూడు రోజులుగా పాదయాత్రలో అనేక సమస్యలు



తన దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా ఎవరినో చూసి భయపడాల్సిన అవసరం లేదని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యంగా బయటికి వచ్చి సమస్యలు చెప్పాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

**టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు**

శ్రీరాం పాదయాత్ర సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు. శ్రీరామ్ నాయకత్వంపై ఎంతో నమ్మకంతో తాము పార్టీలోకి వస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. తాజాగా 32వ వార్డుకు చెందిన షాదిక్,రిజ్వాన్ ఖాన్,షామీర్ అనే మైనార్టీ నాయకులు తమ అనుచరులైన 40కుటుంబాల వారితో కలిసి టిడిపిలోకి చేరారు. శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

## మంత్రి ఉషశ్రీ చరణ్‌కు స్వాగతం పలికిన గోరంట్ల వైసిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ మొట్టమొదటిసారిగా పెనుగొండకు విచ్చేయడంతో ఘనంగా స్వాగతం పలికేందుకు గోరంట్ల మండలం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు దాదాపు 300 వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. . గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి దాదాపు 35 వాహనాలు ఏర్పాటు చేసి నాయకులను, కార్యకార్తలను వాహనాలలో తరలించారు. పెనుగొండకు తరలిన వారిలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి, అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురామరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రక్రుద్దిన్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, సర్పంచులు అశ్వర్థ రెడ్డి, నర్సిరెడ్డి, వాసునాయక్, వినోద్ కుమార్, నర్సింపల్లి పీవీ. శివారెడ్డి, పుట్టగుండ్ల పల్లి వెంకట శివారెడ్డి, ముసలిరెడ్డి, గంగాధర్, సంపత్, జొన్న ఆంజనేయులు, రామచంద్ర రెడ్డి, అది, ప్రేమ్ కుమార్, ఎంపిటిసి ఓబుల రెడ్డి, విక్రమ్ కుమార్ రెడ్డి, గోవింద రెడ్డి, చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ అశ్వర్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని అక్షింతలను ఆయా గ్రామాల హిందూ ధర్మరక్షాసమితికి అందజేత

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు రెవెన్యూ మండలం మరూరు గ్రామంలో అయోధ్య శ్రీరామ చంద్రుని చిత్రపటం, ఆహ్వానపత్రాలు, అక్షింతలను గడప గడపకు అయోధ్య రాముడు కార్యక్రమంలో అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో ఆయా గ్రామాల హిందూ ధర్మ రక్షా సమితికి ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బౌద్ధిక్ ప్రముఖ్ జూటూరు రమేష్ మాట్లాడుతూ దేశంలోని పాలకులు మరియు యువత ఆదర్శ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకొని భారత దేశ పునర్ వైభవంలో భాగస్వాములు కావాలని తద్వారా భారత మాత విశ్వజగతిలో ప్రపంచ గురువుగా భాషిల్లుతుందని అభిలషించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు చెన్నకేశవ నాయుడు, చైతన్య చౌదరి, నారాయణ, ముసలప్ప మరియు భజనబృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బూత్ స్థాయి అధికారులతో సబ్ కలెక్టర్ సమావేశం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ శనివారం 158- పెనుకొండ నియోజక వర్గ పరిధిలో గల బూత్ స్థాయి అధికారులు మరియు సూపర్ వైజర్లతో కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ స్థాయి నందు ఏవైన ఇబ్బందులు, ఒత్తిళ్ళు, మరియు మౌలిక సదుపాయాలలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరారు. ఎన్నికల క్లైములు ఫారం-6, 7, మరియు 8 లకు సంబంధించి గడువు లోపు ఇఆర్ఓ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశమునకు 158- పెనుకొండ నియోజక వర్గ పరిధిలో గల అందరు బూత్ స్థాయి అధికారులు మరియు సూపర్ వైజర్లు పాల్గొనడం జరిగినది.

## ధర్మవరంలో రానున్నది శ్రీరామరాజ్యమే

**-పాదయాత్రలో సంఘీభావం తెలిపిన కుమ్మర శాలివాహన సమితి రాష్ట్ర కన్వీనర్ మదనపు పోతలయ్య**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో ధర్మవరంలో గెలిచేది పరిటాల శ్రీరామ్ అని ధర్మవరంలో రానున్నది శ్రీరామరాజ్యమని మొదలాపు పోతలయ్య పేర్కొన్నారు. శనివారం ధర్మవరంలో పాదయాత్ర చేస్తున్న తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు మద్దతు తెలిపి ఆయన వెంట నడిచారు. రాబోవు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో రాష్ట్రంలో చంద్రబాబు గెలవబోతున్నాడని అదే విధంగా ధర్మవరంలో శ్రీరామ్ గెలవబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ పతి, ప్రదీప్ కుమార్, భానుకోట రామాంజనేయులు, జలాల్ పురం గుర్రప్ప, దర్శనముల నాగేంద్ర, పప్పూరు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యువత అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి పరిటాల సునీత...**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం తెలుగు దేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు జన్మదిన వేడుకలు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఎల్ శ్రీధర్ నాయుడుచే కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ ఎల్ శ్రీధర్ నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువత అందరిని ఉత్సాహపరుస్తాడని ఆమె అభినందించారు. అలాగే రామగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పేరూరు ,ఆర్ కొత్తపల్లి, కొత్త గిరి, పిచ్చిరెడ్డి కొట్టాలు, దుబ్బార్లపల్లి ,ముత్యాలమ్మ పల్లి, పెద్ద కొండాపురం గ్రామాల్లో కూడా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, గుర్రం శ్రీనివాసులు, రాప్తాడు టిఎన్టియుసి అధ్యక్షుడు విశ్వనాథ్, కార్మిక శాఖ ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం దగ్గర శనివారం నాడు 2024 నూతన నేటి దిని పత్రిక సూర్య క్యాలెండర్ ను రాంపురం గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల ప్రక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్సి ఇంచార్జ్ కే నారాయణ, వైస్ సర్పంచ్ వెంకటేష్ నారాయణ, నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు చిన్న, అంజి, ఆంజనేయులు, పెద్దప్పయ్య, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలకడానికి వెళ్లిన రొద్దం వైసీపీ నాయకులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మంత్రి కె.వి ఉషశ్రీ చరణ్ పెనుగొండకు వస్తున్న సందర్భంగా రొద్దం మండలంలోని వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శనివారం జడ్పిటిసి పద్మ హక్కులప్ప ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు 60 వాహనాలలో పెనుగొండకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సి నారాయణ రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, జెట్టి శ్రీనివాస్ రెడ్డి, కాటిమి రామచంద్రారెడ్డి, కిష్టప్ప, వైసిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి

### - ఆంధ్రప్రదేశ్ చైల్డ్ కేర్ కమీషనర్ డా.రాజేంద్ర ప్రసాద్



మడకశిర మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలోనే అత్యధికంగా బాల్య వివా హాలు జరుగుతుండం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ చైల్డ్ కేర్ కమీషనర్ డా.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు అవగాహన లోపంతోనే బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రధానంగా బాల్య వివాహలు మడకశిర ప్రాంతం లో ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టడంలో భాగంగా విధిగా అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ తల్లి తండ్రుల కు ,పిల్లలకు అవగాహన కల్పించి బాల్య వివాహాల రద్దుకై తోడ్పడాలని సంబంధిత అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో మడకశిర ఇన్‌చార్జి తాసిల్దార్ హసీనా సుల్తానా, సిడిపిఓ నాగమహేశ్వరి, ఎం ఈ ఓ 2 నరసింహమూర్తి, ఎస్ ఐ సాకే లోకేశ్, ఎంపిడిఓ ఏ ఓ ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, అధికారులు నాగలక్ష్మి , మురళీధర్, ఆర్ డిటిసంస్థమల్లికార్జున,ఆదినారాయణ ,సామాజిక కార్యకర్త ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సాధన స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాధన స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబరా లను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిం ది. భోగి మంటలు , పచ్చటి తోరణాలు, రంగు రంగుల రంగ వల్లికల తో తీర్చిదిద్దిన అందమైన ముంగి ళ్ళు , తెలుగు సాంప్ర దాయాలు ఉట్టిపడేలా తీర్చిదిద్దారు.పాఠశాల ఆవరణ ములో తీర్చిదిద్దిన "బొమ్మల కొలువు " విద్యార్థులను, తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించింది ."చిన్నారులకు సాంప్ర దాయబద్ధంగా నిర్వ హించే" భోగి పళ్ళ ఉత్సవాన్ని " నిర్వహిం చడం జరిగింది.తెలుగు సంప్రదా యాలను ప్రతిబిం బించేలా విద్యార్థుల 'వస్త్ర అలంకరణ' మరియు నృత్య ప్రదర్శనలు చూప రులను ఎంతో ఆకర్షిం చాయి. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు సాదిక్ బాషా, విద్యార్థులను ఉద్దేశిం చి పండుగలు సాంప్రదాయాలకు ,సంస్కృతిని, నాగరి కతను, విజ్ఞానాన్ని అందించే వారదులుగా కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ గౌస్ పీర్ సార్, విద్యార్థులను ఉద్దేశిం చి పండుగలు సాంప్ర దాయాలకు ప్రతిరూ పంగా ,భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని పంచే విధంగా ఉండా లని ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ షాహిదా, శ్రీనివాసులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు .

## జాబ్ క్యాలెండరు వెంటనే విడుదల చేయాలి



కదిరి, మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునకు ప్రత్యేక జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగంలో నిండా ముంచారని తెలుగు యువత నాయకులు నాయకులు ఆరోపిం చారు. రాష్ట్ర పార్టీ, కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశా ల మేరకు కరపత్రాలను ఆవిష్కరిస్తూ వెంటనే క్యాలెండర్ను విడుదల చేయాలన్నారు. సీఎం గా దాదాపు 4 1/2సంవత్సరాలు గడి చిన కూడా ఇంతవరకు ఒక జాబ్ క్యాలెండ రుకూడా విడుదల చేయలేని కారణంగా కదిరి లో తెలుగు యువత ప్రభుత్వం పట్ల తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు సాలంకి హనుమంతరావు, రాష్ట్ర యువత కార్యదర్శి కుందిరి శ్రీనివాసులు, శ్రీ సత్య సాయి జిల్లా ఉపా ధ్యక్షులు జి. చైతన్య, జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ ఏసీపి చౌదరి, శ్రీనివాసులు తెలుగుయువత నాయ కులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలో పోలింగ్ స్టేషనులలో కల్పించవలసిన మౌలిక సదుపాయాలు సోమవారం లోగా పూర్తి చేయాలనీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎం ఈ ఓ శ్రీధర్ సూచించారు. శనివారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలో ఎలక్ట్రికల్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఎలక్షన్ నిర్వహణకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయుటకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజినీయరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు వర్తింపు : సర్పంచ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్ర, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎటు వంటి వివక్షత చూప కుండా అర్హత ప్రామా ణికంగా రాష్ట్రంలోని పేదల జీవన ప్రమా ణాలు పెరిగేలా, ఆర్థిక భరోసా లభించేలా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తు న్నారని, భవిష్యత్తులో మెరుగైన సేవలు అందించడానికి చర్య లు చేపట్టారని ముది గుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రా యుడు, జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్ శనివారం స్థానిక సొసైటీ ఆవరణలో నిర్వహించిన పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పేర్కొ న్నారు. గత ప్రభు త్వాలు అరాకొరాగా పింఛన్లు అందించా రని, అధికార మార్పిడి అనంతరం అర్హత ఉన్న లబ్ధిదారులను, సంక్షే మ పథకాలు పొందు తున్న వారి పేర్లను జాబితా నుండి తొల గించడం జరిగింద న్నారు. ప్రస్తుతం ఏ పార్టీకి చెందిన వారైనా అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని తద్వారా వైకాపా నాయకులు, కార్యక ర్తలు, సమాజంలో సంచరిస్తున్నామని మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సీని యర్ నాయకులు నారాయణరెడ్డి పేర్కొ న్నారు. ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్లు జనవరి మాసం నుండి 3000 రూపాయలు చొప్పున లబ్ధిదారుల చెంతకి ఒకటో తారీఖున చేరవేయడం జరుగు తుందన్నారు. గతంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ 15 రోజుల పాటు కొనసాగగా నేడు వాలంటీర్ల వ్యవ స్థ ద్వారా లబ్ధిదారులు అందరికీ ఒకటి రెండు రోజులలో పంపిణీ చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలోని నాలుగు సచివాల యాల పరిధిలో 2078 మందికి, వివిధ పథ కాల ద్వారా పింఛన్లు అందిస్తున్నామని వారు తెలిపారు. మధ్య వయసు మహి ళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి భరోసా పథకం ద్వారా సంవ త్సరానికి 1 8 7 5 0 చొప్పున నాలుగు సంవత్సరాలుగా అందివ్వడం జరిగిం దన్నారు. విద్యారంగ వ్యవస్థ అభివృద్ధి కోసం నాడు నేడు, అమ్మ ఒడి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తున్న ధర్మవరం శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, సంక్షేమ పాలనం దిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న కాలం లో అండగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో కవిరాజ్, ఎంపీటీసీ రామకృష్ణ, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, ఈవో ఆర్ డి కృష్ణ కుమార్, పంచా యతీ సెక్రెటరీ మంజులాదేవి, వైకాపా నాయకులు జయమ్మ పార్వతి లక్ష్మీదేవి పలురు వైకాపా నాయ కులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొ న్నారు. సామాజిక పింఛన్ మూడు వేల రూపాయల పెంపునకు కృతజ్ఞతగా లబ్ధిదా రులు జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు.



## పాఠశాల తనిఖీ

రొళ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని గుడ్డు గురికి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. ప్రార్థన సమయానికి హాజరై విద్యార్థులతో ప్రార్థన నిర్వహిం చారు.పాఠశాలలోని వివిధ రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనం విద్యార్థుల ప్రగతి ఎస్ఏ వన్ పరీక్ష పత్రాలను పరిశీలించడం జరిగింది.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రవీంద్ర



తనకల్లు, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మ్యానిటరింగ్ కమిటీ సభ్యునిగా మం డల పరిధిలోని సింగిరి వాండ్లపల్లికి చెందిన బసెట్టి రవీంద్ర ఎన్నిక య్యారు. ఆర్ డి ఓ ఆఫీస్ లో అడ్మి నిస్ట్రే టివ్ ఆఫీసర్ వారి నుండి నియామక పత్రాన్ని ఎస్సీ,ఎస్టీ జిల్లా మానిటరింగ్ మెంబర్ గంగులయ్య ఆధ్వర్యంలో అందుకు న్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, తన ఎన్ని కలకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 10 తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 58 మంది విద్యార్థులకు శనివారం కదిరి యుటి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరి యల్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఇలాంటి మెటీరియల్ వినియోగించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ గౌరవా ధ్యక్షుడు ఆయు బ్ భాషా, ఉపాధ్యా యులు లక్ష్మీనా రాయణ,సోమశేఖర్, ఫైరోజ్ బాషా, ప్రతాప్, సుధాకర్, యాసిన్, పోతులయ్య, చంద్ర నాయక్, మారుతి, బాబు నాయక్, బాలాజీ నాయక్ వివిఎన్ దేవి, రవి నాయక్, శివలక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల మాడలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మేజర్ పంచాయతీ అయినా నల్లమడలో శనివారం టిడిపి నాయ కులు బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య హాజర య్యారు. కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని తద్వారా ఆరు హామీలు అమలుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర్, నాయ కులు అబ్బాస్ ఖాన్, బాబావలి ,బుట్టి నాగభూషణం నాయుడు, మహిళా నాయకురాలు మణికు మారి, శ్రీనివాసరెడ్డి, ఈశ్వరయ్య, రాము అగ్గి,రాముడు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ఆందోళనలు అడ్డుకోలేరు...

### వామపక్ష నాయకులు.



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత 26 రోజులుగా తమ హక్కుల సాధన కోసం ఆందోళన నిర్వ హిస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్క రించక, వారిపై నిర్బం ధాలు, అరెస్టులు, కఠిన చట్టాలు తో అడ్డు కోవాలని చూడడం దారుణమని శనివారం స్థానిక దీక్షా శిబిరంలో వామపక్ష నాయకులు అన్నారు. కార్మిక చట్టా ల మేరకు అందిం చాల్సిన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగ న్వాడీలు ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం స్పందిం చకపోగా వారిపై యస్మా చట్టాన్ని ప్రయోగించడం ప్రభుత్వ నిరంకుశు త్వానికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అంగన్వాడీలు కోరు తున్నారని వాటిని నెరవేర్చక పోగా, కఠిన పోలీస్ చట్టాలను చేపట్టడం దారుణ మన్నారు. ఈ కార్య క్రమంలో వామపక్ష నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంక టేష్, చల్లా శ్రీనివా సులు, రజియా, ఇందు మతి, మండల వ్యాప్తం గా విధులు నిర్వహి స్తున్న అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ‘కడపల’ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ..రె‘ఢీ’

- కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ?
- కదిరి లేదా పుట్టపర్తి నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు ఏర్పాట్లు
- బలమైన అనుచరవర్గం కలిగిన నాయకుడు
- వైఎస్ షర్మిలమ్మతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం అంటున్న కడపల వర్గం

**కదిరి, మేజర్‌న్యూస్ :** ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి త్వరలోనే కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు రె‘ఢీ’ అయ్యారు. డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి 2004 నుండి2009 వరకు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పూర్వపు నల్లమాడ ఎమ్మెల్యేగా కొనసాగారు. కడపల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ది నేటికీ ప్రజలు గుర్తించుకొంటున్నారు. కడపల హవా నేటికీ తగ్గడం లేదు. ముఖ్యంగా కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలలో నేటికీ ఆయనకు బలమైన అనుచర గణం ఉంది. ప్రత్యక్ష రాజకీయాలకు దూరమైనా కూడా కడపల పట్ల నాయకులు, కార్యకర్తలలో అభిమానం చెక్కు చెదరలేదు. డాక్టర్ కడపల ప్రస్తుతం వైసీపీలోనూ ఉన్నా కూడా తగన గుర్తింపు లేదని, అందుకే ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. దివంగతనేత డాక్టర్ వైఎస్ఆర్ కుమార్తె వైఎస్ షర్మిళ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మళ్లీ కడపల ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో అత్యంత సన్నిహితుడిగా, బంధువుగా కడపల ఉండేవారు. వైఎస్ఆర్ చొరవతోనే2004లో నల్లమాడ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం, ఆపై ఎమ్మెల్యేగా డాక్టర్ కడపల గెలుపొందడం జరిగింది. వైఎస్ఆర్ అకాల మరణం చెందిన తర్వాత ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్‌సీపీలోకి చేరి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట



నడిచారు. జగన్మోహన్‌రెడ్డి కడపలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ప్రత్యక్షంగా రాజకీయాలకు దూరమయ్యారు. దాదాపు 10 ఏళ్లకుగాపైగా సబ్దతతగా ఉన్న కడపల.. వైఎస్ షర్మిళ కాంగ్రెస్ పార్టీలోకి చేరికతో మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి చేరి, ప్రత్యక్షంగా ప్రజలకు దగ్గరకావడానికి సిద్దమవుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన షర్మిళకు రాష్ట్ర అధ్యక్షురాలు పదవి వస్తుందన్న సమచారంతో 2024 ఎన్నికలలో కదిరి లేదా పుట్టిపరి నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి కడపల సిద్దమవుతున్నారు. కడపలకు పుట్టపర్తి, నల్లమాడ, అమడగూరు, ఓడీసీ మండలాల్లో బలమైన అనుచరులు ఉండగా, కదిరి నివాసముంటున్న డాక్టర్ కడపలకు సొంత మండలమైన తనకల్లు తోపాటు నల్లచెరువు, కదిరి, గాండ్లపెంట, ఎన్‌పీకుంట, తలుపుల మండలాలలో ఆయనకు ప్రత్యేక క్యాడర్ ఉంది. కడపల రానున్న ఎన్నికలలో కదిరి లేదా పుట్టపర్తి నియోజకవర్గంలోపోటీ చేస్తే త్రిముఖ పోటీ ఉంటుందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. కడపల ప్రత్యక్ష రాజకీయాలలో వచ్చిపోటీ చేస్తే ఆయన వెంట నడిచేందుకు ఆయన వర్గం సైతం ముందుకొస్తోంది. ఏదీ ఏమైన కడపల ప్రత్యక రాజకీయాలలోకి రావడంపై అయన అభిమానులు, అనుచరుల వర్గం నుంచి హర్షం మొదలవుతోంది.

# సరిహద్దుల్లో నిఘా పెట్టండి..

-తరచూ తనిఖీలు చేపట్టాలి
-లేపాక్షి పోలీస్ స్టేషన్ తనిఖీ
-పోలీసుల తీరులో మార్పు రావాలి లేదంటే చర్యలు తప్పవు.. ఎస్పీ

లేపాక్షి మేజర్ న్యూస్:- సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టాలి,తరచూ తనిఖీలు చేపట్టాలని, బాధితుల పట్ల పోలీసులు అండగా ఉంటూ న్యాయ పరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి ఐపీఎస్ ఆదేశించారు. శనివారం హిందూపూర్ సర్కిల్ , లేపాక్షి పోలీస్ స్టేషన్ ని ఎస్పీ తనిఖీ చేపట్టారు.పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించారు. పోలీసు స్టేషన్ లలో నిర్వహించే పలు రికార్డుల పరిశీలించి.సర్కిల్ పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను సమీక్షించారు.కేసు నమోదుతో మొదలు ఛార్జిషీటు దాఖలు వరకు, ఆతర్వాత కొనసాగే కోర్టు ప్రాసెస్ కు ప్రాపర్ గా ముందుకెళ్లాలన్నారు

**పోలీసులందరు రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి.** గ్రామస్థాయిలో పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. పోలీసుల తీరులో మార్పు రావాలి. గ్రామాలలో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలి.పోలీసు సిబ్బందితో



ముఖాముఖిగా మాట్లాడారు.సిబ్బంది పని తీరు,వారి సమస్యలుపై ఆరా తీశారు. కేటాయించిన విధులను సమర్థ వంతంగా నిర్వర్తించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతి కంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ లకు వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు.న్యాయపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలన్నారు.

అనంతరం మహిళ పోలీసులతో ఎస్పీ సమావేశం నిర్వహించి గ్రామా లలో మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తరచూ గ్రామ సందర్శన చేయాలని, సైబర్ నేరాలు, దిశా యాప్ వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంతేగాక ఎప్పటికప్పుడు గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను వెంటనే అధికారులకు దృష్టికి తీసుకురావాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ, దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి, రాత్రి వేళల్లో గస్తీలు నిర్వహించాలి , సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఎస్పీ తో పాటు హిందూపురం డిఎస్పి కంజక్షన్ ,సి.ఐ వేణుగోపాల్,సిసి రాఘవేంద్ర, ఎస్సై గోపి, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలిసారి పెనుకొండకు చేరుకున్న మంత్రి ఉషశ్రీచరణ్

- ఘన స్వాగతం పలికిన
పెనుకొండ నియోజకవర్గ నాయకులు, ప్రజలు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మంత్రి ఉషశ్రీ చరణ్ తొలత కళ్యాణ్ దుర్గం నుండి బయలుదేరి 44 జాతీయ రహదారి గుండా పెనుగొండ నియోజకవర్గం లో ఎంటర్ అవ్వగానే పెద్ద ఎత్తున నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ కాన్వాయ్ తో మంత్రి పెద్ద చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అక్కడి నుండి దర్గా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీగా దర్గా సర్కిల్లో మంత్రి ఉషశ్రీ చరణ్ కు పెనుకొండ వైసీపీ నాయకులు జయశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో యాపిల్ కాయల గజమాలతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. దర్గా సర్కిల్ నుండి బాబయ్య స్వామి దర్గా వరకు నడుచుకుంటూ వెళ్లి ఈ సందర్భంగా చాదర్ ను బాబయ్య దర్గాలో మంత్రి భర్త చరణ్ రెడ్డి చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడుతూ మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెనుగొండకు ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి



కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. జగనన్న చేసిన అభివృద్ధి జగనన్న అందించిన నవరత్నాలు సంక్షేమ పథకాలు జగనన్న చేసిన అభివృద్ధి 2024 లో కూడా జగనన్న తప్పకుండా ముఖ్యమంత్రి అవుతాడని 175 కి 175 సీట్లు వస్తాయని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు.
విడపనకల్లు, పుట్లూరు

# అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం

-పెంచిన పింఛన్ డబ్బులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**యాడికి, మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం రూ.3000లు పెన్షన్‌ను కేతిరెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం మండల పరిషత్ సమావేశ భవనంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అధ్యక్షతన పింఛన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ జగన్ ఇచ్చిన మాట నెరవేర్చాడని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడడం నాకెంతో ఆనందమని బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ద రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క అవ్వ తాతలు బాధపడకూడదని ఎన్నికల సమయంలో అవ్వ తాతలకు 3000 రూపాయలు ఇస్తానని చెప్పిన ప్రకారం అవతలకు ఈరోజు మూడు వేల రూపాయల పంపిణీ చేయడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. ఇప్పటికైనా ఎవరు మంచివారు ఎవరు చెడ్డవారు అని పక్కన పెడితే ఎలాంటి అవినీతికి తావులేకుండా ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం మీ సమస్యలను వాలంటీర్ల ద్వారా పరిష్కరించడం ముఖ్యంగా ప్రతి నెల ఒకటి ఒక తారీకు ఇంటివద్దని కే వాలంటరీ వచ్చి మీ తలుపు తట్టి మూడు వేలు ఇస్తున్నారు. మంచికే ఓటు వెయ్యండి జగన్ గెలిపించుకోండి ఈ పథకాలన్నీ ఇలాగే కొనసాగుతాయి అంటూ తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచ కట్టు వెంకటరామిరెడ్డి, కాసా చంద్రమోహన్, నగరూరు బ్రహ్మానందరెడ్డి, అవుకు రాజు, కోట చౌదరి, తిరుపతి తో పాటు భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే చేనేత రంగానికి ఉనికి

**- జాతీయ చేనేత మహిళ సభ్యురాలు జయశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలోనే వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమను, వాటి ఉనికిని కాపాడుకోవాలంటే ఐక్యమత్యంతోనే సాధించవచ్చునని జాతీయ చేనేత మహిళ సభ్యురాలు జయశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను వెల్లడిస్తూ, తొలుత 2024వ సంవత్సరానికి 21 కులాల వారికి,పుర ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. గత 100 సంవత్సరాలుగా చేనేత పరిశ్రమను ఆధారపడిన వారందరూ కూడా ఎన్నో సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటూన్న తరుణములో పట్టు వ్యాపారస్తుల సంఘమును ఏర్పాటు చేసి, ఈ సంఘం ఆధ్వర్యంలో అఖిలభారత చేనేత కుల సంఘాల సమైక్య నేతృత్వంలో అన్ని కులాల వారిని ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహించి, చేనేత పరిశ్రమలు కాపాడుకొనుటలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? ముందు తరాలకు ఎలా వెళ్లాలి? అన్న విషయాలను సమావేశంలో తెలపడం జరిగిందన్నారు. 21 కులాల ఐక్యతను కోరుకోవడమే మా యొక్క లక్ష్యము అని తెలిపారు. చేనేతను కాపాడుకుంటూ, ముందు తరాలకు అందించేలా సరి అయిన నిర్ణయాలను కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. చేనేత కార్మికులు మాస్టర్ వీవర్స్ అవినాభావ సంబంధంతో ఉన్నప్పుడే సమస్యలను సులభతరంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని, అప్పుడే చేనేత పరిశ్రమ మూడు పువ్వులు ఆరుకాయలుగా వెలుగుతుందని తెలిపారు. చేనేత యొక్క ఉనికిని ఆత్మగౌరవంతో తాము ముందుకు వెళుతున్నామని, ఎటువంటి రాజకీయ లబ్ధిని కూడా ఆశించడం లేదని వారు స్పష్టం చేశారు. చేనేతను నమ్ముకున్న వారందరికీ తాము ఒక చిహ్నంగా నిలబడుటే మా లక్ష్యం అని తెలిపారు. కాబట్టే ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన చేనేత పరిశ్రమను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మున్ముందు మా కమిటీ ఆధ్వర్యంలో చేనేత పరిశ్రమలు, కార్మికులను కాపాడుకోవడంలో ప్రణాళికలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలో కదిరిలో మహాసభను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## పుట్టపర్తిలో మున్సిపల్ కార్మికులకు
# దుకాణదారులకు మధ్య వాగ్వాదం



**సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** పుట్టపర్తి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం పుట్టపర్తి లోని పలు వీధులలో చెత్తాచెదారం గుట్టల గుట్టలుగా పేరుకుపోయింది. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వెనకవైపు ఉన్న వీధిలో దుకాణదారులు తీవ్ర దుర్వాసనను భరించలేక స్వచ్ఛందంగా పెద్ద పెద్ద బూరా సంచులు తీసుకువచ్చి చెత్తా చెదారాన్ని సంచులలో నింపడం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు అక్కడకు చేరుకొని వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడే నివాసం ఉన్న దుకాణదారులు ఇళ్లలోని ప్రజలు కార్మికులతో మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త తీసుకువచ్చి మా ఇళ్ళ ముందు వేగా తీవ్రదుర్గంధం వెదజల్లుతోందని భరించలేని స్థితిలో విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని అందుకు బాధ్యులు ఎవరు అంటూ బూరా సంచులలో నింపి పక్కన పెడుతున్నట్లు వారు తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు చెత్తాచెదారం ఎవరు ముట్టుకో రాదని వారితో వాదోపవాదనకు దిగారు ఆ వీధిలో కొద్దిసేపు ఉధృత పరిస్థితి నెలకొంది. దీంతో శాంతించిన కార్మికులు సంచులలో నింపండి కానీ ఎత్తివేసే ప్రయత్నం చేయరాదని అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

## సమస్యల
# పరిష్కారమే మా లక్ష్యం

**- అంగన్వాడి సంఘం, మునిసిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సంఘం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 26 రోజులుగా అంగన్వాడీ కార్మికులు, గత 12 రోజులుగా మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు న్యాయపరమైన సమస్యల కొరకు సమ్మెలు చేస్తున్నామని, మా సమస్యల పరిష్కారమే మా లక్ష్యము అని అంగన్వాడి సంఘం నాయకురాల్లు, మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగపు కార్మికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు శనివారం తమదైన శైలిలో పోరాటాన్ని ఉధృతం చేశారు. ఓవైపు పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట గత రెండు రోజులుగా దీక్షలు కూడా పూనుకున్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం పై కార్మికులు తీవ్రంగా ప్రభుత్వంపై మండిపడ్డారు. తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు తాము సమ్మెను విరమించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, చంద్రకళ, పోతక్క, దీన, గోవిందమ్మ, మాంచాలని దేవి, అనిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**బిక్షాటనతో మున్సిపల్ కార్మికుల నిరసన :** గత 12 రోజులుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కొరకు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా 12వ రోజు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా పట్టణంలోని ప్రధాన వీధులలో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వము యొక్క బెదిరింపులకు కార్మికులు భయపడేది లేదని దీటుగా సమాధానం చెప్పడమే మా లక్ష్యం అని వారు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తన దుర్మార్గ చర్యలను చాటుకోవడం దారుణమన్నారు. కార్మికులపై అక్రమ కేసులు బనాయించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామన్న బెదిరింపులకు నోటీసులకు తాము బెదిరేది లేదని స్పష్టం చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా సెమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఫీ, మేకల బాబు, చెన్నకేశవులు వెంకటేశు దుర్గమ్మ, నర్సక్క, ముకుందా, అద్ర మహేష్, సురేష్, నాగరాజ్, రామాంజనేయులు, పరమేష్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్మాపై అంగన్వాడీలకు అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించిన ఏపీ ప్రభుత్వం విషయాన్ని గోరంట్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగన్వాడి సమ్మె చేస్తున్న వారికి గ్రామాభివృద్ధి మహిళా మండలి అధ్యక్షురాలు, అడ్వకేట్ రమాపావని రాయల్ అవగాహన కల్పించారు. అత్యవసర సర్వీసులు కింద సమ్మె నిషేధిస్తూ ఉత్తర్వులు ఆరు నెలల పాటు సమ్మెపై నిషేధం, సమ్మె చేస్తే చర్యలు తీసుకుంటామన్న ఏపీ ప్రభుత్వం డిమాండ్ల సాధన కోసం గత 26 రోజులుగా అంగన్వాడీల సమ్మె నిర్వహిస్తున్న దానిపై ఉత్తర్వులు ఎస్మా విషయాన్ని అవగాహన చేశారు. అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటారని సమ్మె వలన గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు పౌష్టికాహార లోపంతో తమ ఆరోగ్య పరిస్థితిని కోల్పోతారు అన్న విషయంతో 1971 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. అవసరమైతే విధుల నుంచి తొలగించి వేరే వారిని నియమించుకొనె అవకాశం ఉంటుందని కాబట్టి మీరు మేమే ఉద్యోగాలలో కొనసాగుతూ నీ యూనియన్ లీడర్లకు తెలియజేసి వారి ఆధ్వర్యంలో ముందుకు నడవండని వారికి అవగాహన చేయడం జరిగింది.

# 50 బైకుల్లో ర్యాలీగా వెళ్లిన గోపాల్ రెడ్డి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ యోజకవర్గంలోని రాంపురం పంచాయతీ నుండి శనివారం నాడు పెనుగొండ ఇంచార్జ్ వైసిపి శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పెనుగొండకు విచ్చేయుచున్న సందర్భంగా రాంపురం పంచాయతీ నుండి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 బైకుల్లో ర్యాలీగా వెళ్లి మంత్రి ఉషశ్రీ చరణ్ గోపాల్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మరువపల్లి నారాయణ, మాజీ వైస్ సర్పంచ్ వెంకటేష్, నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు రాంపురం చిన్నంజి, ఆంజనేయులు, రాంపురం పెద్దయ్య, గోవిందప్ప మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు జగనన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు సురక్షితపై బైక్ ర్యాలీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రం ద్వారా రోడ్డు సురక్ష జీవన్ రక్ష (రోడ్ సేఫ్టీ బైక్ అవేర్నెస్ ర్యాలీ) నువ్వు ఆదివారం ఉదయం ఏడు గంటలకు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారి సిస్టర్ రాదక్క తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణంలో ప్రతి క్షణం సురక్షితంగా ఉండాలని దీనిలో ప్రగతి ఉంటే అదే నిజమైన ప్రగతి అవుతుందని తెలిపారు. ఇటీవలే 6000 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ 500 మందికి అవగాహన అర్థం చేయించుటకే ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన పొందాలని వారు తెలిపారు. బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

**- పిఎస్‌యు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానంను రద్దు చేయాలని పీఎస్ యూ తో పాటు మరో 15 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పేరుతో జనవరి 12వ తేదీ దేశరాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంటు మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతి శీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందామనే డిమాండ్లతో పార్లమెంటు మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 50వేల మంది విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. గత 9 సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అమ్మేస్తూ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం జరుగుతోంది. విద్యార్థి నిరుద్యోగ యువత దేశంలో బీజేపీని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎస్యూ నాయకులు శివకుమార్, ప్రశాంత్, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరమంతా కంపు కొడుతోంది..

**-సీఎం జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలనకు చెత్త కుప్పలే నిదర్శనం**
**-జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీసి వరుణ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పారిశుద్ధ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పారిశుద్ధ కార్మికులు సమ్మెలో కి వెళ్లడంతో నగరంలోని ఏ వీధి మలుపు చూసినా చెత్త కుప్పలతో దర్శనమిస్తోంది. ఫలితంగా నగరం అంతా కంపు కొడుతోందని.. సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు కొండలుగా పేరుకుపోతున్న చెత్త కుప్పలే నిదర్శనమని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టిసి వరుణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు పేరుకుపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, శీతాకాలంలో సీజనల్ వ్యాధులు స్వైర వ్యవహారం చేస్తున్నాయని, వైరల్ జ్వరాలతో చిన్నపిల్లలు వృద్ధులు బాధపడుతున్నారని రోగాలు ప్రబులుతున్నాయని తెలిసిన ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గపు చర్య అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేని మంత్రుల నామమాత్రపు చర్చలతో కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కలగజేసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మెరుగైన పారిశుధ్యం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వరుణ్ హెచ్చరించారు.

# వృద్ధాశ్రమంలో వంట సరుకులు పంపిణీ



**హిందూపురం మేజర్ న్యూస్:-** పురం లో గల సహస్ర ప్రణామ్ వృద్ధాశ్రమం లో ఉన్న అనాధలకు,వృద్దులకు పండ్లు, బిస్కెట్స్ ల తో పాటు గా వంటకు కావలసిన ముడి సరుకులను కూడా హెచ్.డి.బి ఫైనాన్స్ లిమిటెడ్ వారు అందించడం జరిగింది.అక్కడ ఉన్న వారికి ఏదో రకంగా సహాయం చేయాలి అనే ఉద్దేశంతో ముందుకొచ్చి వారి దయా హృదయం తో వీటిని పంపిణీ చేయడం చాలా ఆన%శీ%ద కరమని ఆశ్రమం నిర్వాహకులు ఆదిత్య అన్నారు.ప్రతి ఒక్కరూ అనాథల పట్ల,వృద్ధుల పట్ల సహాయ గుణాన్ని అలవరుచుకోవాలి అని ఈ సందర్భం గా ఆయన కోరారు.సహాయం చేసిన హెచ్.డి.బి ఫైనాన్షియల్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ జర్గీష్ బాషా, మధుసూదన్ ప్రసాద్, మల్లికార్జున, సేల్స్ మేనేజర్, స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### భారత చైతన్య యువజన

# పార్టీ నాయకులు విస్తృత ప్రచారం



**సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండల కేంద్రంలో భారత చైతన్య యోజన పార్టీ మహిళా నాయకురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా మండలంలోని లింగారెడ్డిపల్లి, కదిరి దేవరపల్లి, బండమీద పల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ అనంతపురంలో జరిగే రాయలసీమ సింహ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం జయలక్ష్మి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసమే భారత చైతన్య యోజన పార్టీ ఆవిర్భవించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఈ పార్టీ లక్ష్యం అన్నారు. ముఖ్యంగా బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగడానికి ఈ పార్టీ దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని రాయలసీమ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూరు మొహమ్మద్, శివయ్య, తదితర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# టిడిపి,జనసేన ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం

**-పెండ్యాల శ్రీలత**
**- రెండవ డివిజన్లో ప్రజలతో మమేకమై సమస్యలపై మాటామంతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా జనసేన రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు శ్రీకారం చుట్టారు. శనివారం నగరంలోని ఆమె 2వ డివిజన్ బిందెల కాలనీ లో పర్యటించి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమై మహిళలతో మాటామంతి నిర్వహిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో మహిళలను అన్ని రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని మహిళలకోసం ప్రత్యేకంగా 2019 మేనిఫెస్టోలో వైకాపా చేర్చిన అంశాలు అమలుకు నోచుకోలేదని ఇక్కడ స్థానికంగా చూసినట్లయితే డ్వాక్రా మహిళలకు సున్న వడ్డీ పథకం అమలు కాలేదని అమ్మవడి పరిస్తితి దాదాపు ఈవిధంగానే ఉందని ఇక్కడ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవస్తంగ ఉందని ఎమ్మెల్యే అనంతవెంకట రామిరెడ్డి 800కోట్లుతో చేసిన అభివృద్ధి ఇదేనా అని ప్రశ్నిస్తూ జనసేన టీడీపీ అధికారం లోకి వస్తే మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి పేరుతో తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంత మంది చదువు కుంటెంటి అంతమందికి ఒక్కొక్కరికి 15వేళ రూపాయలు ఆడబిడ్డ నిధికింద 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 15వందలు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం వంటి ఎన్నో మహిళా ఉపయోగ పథకాలు అమలు చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించి మన రాష్ట్రాన్ని అప్పులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని అందువలన ప్రతి ఒక్కరూ జనసేన టిడిపికి ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు దోహదపడాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానికులు వీర మహిళలు జనసేన టీడీపీ నాయకులు మారన్న వాన్నురప్ప అంజి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే ఎన్నికలో తెలుగుదేశం,

# జనసేన కూటమి రాజకీయ ప్రభంజనం



**-మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**

**రాయదుర్గం టౌన్ న్యూస్:** వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన కూటమి రాజకీయ ప్రభంజనం సృష్టిస్తుందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సొల్లాపురం వైసీపీ ఎంపీటీసీ కేశవ రెడ్డిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. దశాబ్దాల కాలంగా సొల్లపురం గ్రామంలో కాంగ్రెస్, వైసీపీలో లో పనిచేసిన నలభై మంది కార్యకర్తలు కేశవరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి ఉత్సాహంగా స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సురక్షితంగా, అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2014-19 మధ్యకాలంలో 4500 కోట్ల నిధులిచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు నాయుడు కారకుడు అయ్యారన్నారు. అత్యంత వెనుకబడిన రాయదుర్గం ప్రాంతానికి ప్రత్యేక దృష్టితో విద్య సంస్థల ఏర్పాటుతో పాటు వ్యవసాయ రంగానికి సాగునీటి వనరులు పెంపొందించడానికి చంద్రబాబు తీసుకున్న ప్రత్యేక చొరవ వర్ణనాతీతం అన్నారు. తెలుగుదేశం పాలనా కాలంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి, రాయదుర్గం భావి తరాలకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించడానికి ప్రతి ఒక్కరూ పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

### అటల్ మెరదన్‌లో పాఠశాలలు, టీంలు

# రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ, మున్సిపల్, కస్తూర్బా, మోడల్, సోషల్ వెల్ఫేర్, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపల్స్ అటల్ ఇన్నోవాషన్ మిషన్ ఆధ్వర్యంలో అటల్ మెరధన్ 2023-24 కు పాఠశాలలు , టీం లను రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు, సమగ్ర శిక్ష ఏపీసి వరప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి ఉన్నత పాఠశాల https://atl.unisolve.org/ వెబ్ సైట్ లో పాఠశాలలను రిజిస్టర్ చేసుకొని, ప్రతి సైన్సు, గణిత, ఉపాధ్యాయులు విద్యార్థుల టీమ్ ను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు.గతంలో అటల్ టింకరింగ్ మారథాన్ లో కేవలం అటల్ ల్యాబ్ పాఠశాలలకే పరిమితమై ఉండేదని, 75 వ గణతంత్ర దినోత్సవాల సంధర్భంగా దేశం లోని అన్ని ఉన్నత పాఠశాలలకు అటల్ మెరథాన్ లో పాల్గొని తమ ప్రతిభా ప్రదర్శించే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. ప్రాజెక్టుల ఎంపిక, మారథాన్ లో పాల్గొనేందుకు యూనిసెఫ్ , యువ సంస్థ తమ పూర్తి సహకారాన్ని అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈ అవకాశాన్ని తప్పని సరిగా విని యోగించుకొని ప్రతిభ కనబరచాలని వారు సూచించారు.

# గృహప్రవేశానికి హాజరైన జానకిరామిరెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం సొరకాయల పేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి నూతన గృహప్రవేశం హాజరు కావాలని ఆహ్వానించినందుకు శనివారం సొరకాయల పేట గ్రామానికి పార్టీ సీనియర్ నాయకుడు సిబి జానకిరామిరెడ్డి, కత్రిమల చెన్నకేశవరెడ్డి, మంజునాథరెడ్డి గృహప్రవేశంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి పనులకు బండి క్రిష్టప్ప విరాళం

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని పై తోటలో వెలిసిన ఈశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పునరుద్ధరణ పనులకు విరాళం అందించారు. శనివారం రాయదుర్గం పట్టణంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి తన స్వగృహంలో రూ. 10,100లు విరాళం వితరణ చేశారు. ఈ విరాళం ఆలయ కమిటీ సభ్యులు నాయకుల బొమ్మన్న, నాయకుల మూర్తి, మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు విరాళం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పునరుద్ధరణ పనులకు అడిగిన తక్షణం లేదనకుండా వాల్మీకి సంక్షేమ సేవా తరుపున విరాళం ఇచ్చినందుకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రకాల పుణ్యకార్యాలకు, అన్నదాన కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణం కు, దేవాలయాల అభివృద్ధి పునరుద్ధరణ పనులకు కుల మత రాజకీయ పార్టీలకతీతంగా విరాళాలు ఇస్తూ అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందడం పూర్వజన్మ సుకృతమనీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు తిప్పే స్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆదాయ కండక్టరుగా చంద్రహాస్



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి డిపో నందు అనంతపురము, బెంగుళూరు రూట్లో ఎక్స్-ప్రెస్ బస్సు సర్వీసులలో కండక్ట రుగా పనిచేయుచున్న వై.చంద్రహాస్ డిశెం బరు -23న అత్యధిక టార్గెట్ కలెక్షన్ 111.46 శాతముతో నెలలో రూ.3,05,4 45.00 ల కలెక్షన్ తో (టార్గెట్ కలెక్షన్ కన్నా రూ.31,408.00 లు అదనము) అత్యు త్తమ నిలిచారు. డిసెంబరు నెలలో ఒక్కరోజు కూడ సెలవు ఉపయోగించుకోకుండా డ్యూటిలు చేసారు. ఈమేరకు అతని ఉత్త మ కండక్టర్ సర్వీసు లకు రూ.500ల నగ దు అవార్డును కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ మంజూ రు చేసారు. కదిరి డిపోనందు వున్న 197 మంది కండక్టర్లలో మొదటి స్థానము చంద్రహాసకి రావ డము అభినంద నీయమని డిపో మేనే జరు తెలిపారు. కదిరి డిపో కండక్టర్లు ప్రతి ఒక్కరూ కృషి చేసి, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి అత్యధిక కలెక్షన్ తెచ్చి,ప్రతి ఒక్కరూ అవార్డులు,రివార్డులకు ఎంపిక కావాలని ఆకాం క్షించారు. ఉత్తమ కండక్టర్ గా ఎంపిక యిన చంద్రహాస్ కృషికి అసిస్టెంట్ మేనేజర్లు హరిత, హరిమో హన్, రామక్రిష్ణ లు, ఎన్.ఎం.యు డిపో కార్యదర్శి బైరిశెట్టి, ఎన్.వి.రమణ,ఇ.యు. కార్యదర్శి శంకరప్ప, గంగాగ్రి, ఉత్తన్న, గంగరాజు, ఆఫీసు సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## మత్తు పదార్థాల నివారణపై వైద్య విద్యార్థులకు అవగాహన ఉండాలి : ఎడిజె. హరిత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న డాక్టర్లు మరియు వైద్య విద్యార్థులు తాము మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాక, ఇతరులకు కూడా ఈ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి హరిత పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల సెంట్రల్ హాల్లో ఫోరెన్సిక్ విభాగం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాల నివారణపై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సరైన ఆలోచనా సరళితో దురలవాట్లకు దూరంగా ఉండవచ్చని ఆమె సూచించారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు బానిసలు అయితే వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా, కుటుంబానికి సమాజానికి కూడా నష్టం కలిగించిన వారు అవుతారని ఆమె హెచ్చరించారు. వారితోపాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.మాణిక్య రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఆరేపల్లి శ్రీదేవి, డా. షారోన్ సోనియా, ఫోరెన్సిక్ వైద్య విభాగాధిపతి డా. ఆర్. శంకర్ నాయక్, సైకియాట్రీ విభాగ అధిపతి డా. వైద్యనాథ్, ఫోరెన్సిక్ వైద్య నిపుణులు డా. గాలేటి చంద్రశేఖర్, డా. రమేష్ బాబు మరియు ఇతర విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొన్నారు.




## ఇంటెన్సో ఫలితాలల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుందుభి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

డిసెంబర్ నెలలో నిర్వహించిన ఇంటెన్సో ఒలంపియాడ్ పరీక్షల ఫలితాలలో అనంతపురం జోన్ కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధిక సెలెక్షన్లతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. శనివారం స్థానిక కమ్మ భవన్ సమీపంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఖచ్చితమైన పాఠ్యప్రణాళిక మరియు నిష్ణాతులైన ఉపాధ్యాయుల, ప్రణాళిక బద్ధమైన శిక్షణ ఇవ్వడం వలన శ్రీ చైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచి రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా నిలిపారని తెలియజేశారు. ఎం టి ఎస్ ఓ ఒలంపియాడ్ లో 1529 మంది విద్యార్థులు, ఎస్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ లో 1149 మంది విద్యార్థులు, జి టి ఎస్ ఓ ఒలంపియాడ్ లో 759 మంది విద్యార్థులు, ఈ టి ఎస్ ఓ ఒలంపియాడ్ లో 990 మంది విద్యార్థులు, ఏ పీ ఎస్ ఓ ఒలంపియాడ్ లో 506 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు ఎంపిక అయ్యారని తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కారకులై న విద్యార్థులను మిఠాయిలు ,పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ ఘన విజయానికి సహకారం అందించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, తబస్సుమ్, వెంకటేష్, సమీనా ఖాన్, కలందర్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి,ఇర్షాద్, ఈరేష్, రాజేష్, నారాయణస్వామి,బాబు,సత్యనారాయణ,హరిత, నవీన్,శ్రీనివాస్, మోహన్ రెడ్డి, రోహిణి,కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ,తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణ్, డీన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్‌సిపై ప్రభుత్వం కాలయాపన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగుల వేతనాలకు సంబంధించిన 12 వ పే రివిజన్ కమీషన్ ఏర్పాటు కాబడి 5 నెలలు గడుస్తున్నా ఉద్యోగులతో సమావేశాలు, జిల్లాల పర్యటన లు చేయకుండా ఏమి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యోగులకు జులై 2023 నుండి 12 వ పి ఆర్ సి అమలు చేయడం కోసం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఛైర్మన్ గా జులై 2023 లో వేతన సవరణ కమీషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. 12 వ పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు కాబడి 5 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. 11 వ పి ఆర్ సి లో ఉద్యోగులు ఆర్థికంగా చాలా నష్టపోయారని గుర్తు చేశారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై ప్రభుత్వం దాటవేత ధోరణి మానుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆర్సిపి డివిజన్ కమిటీ సమావేశం

**కదిరి, మేజర్ న్యూస్ :** రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ కార్యా లయంలో శనివారం కదిరి డివిజన్ కమిటి సమావేశం డివిజన్ కార్యదర్శి టియండి ఇలియాజ్ అధ్యక్ష తన నిర్వహించారు.



సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్ సి పి సత్యసాయి జిల్లా కార్యదర్శి డాక్టర్ నాగన్న హాజరయ్యా రు. సమావేశంలో కదిరి పట్టణ కార్యద ర్శిగా అల్లబకాష్ తో పాటు 11మందితో కార్యవర్గాన్ని ఎన్ను కొ న్నారు. సమావేశంలో ఆర్ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, రాయలసీమ మహిళ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుగుణమ్మ, గంగుల మ్మ, రైతు సంఘము జిల్లా సహాయ కార్య దర్శి గంగన్న, రాజేష్, మణి నాయక్, మండల నాయకుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శి నాగన్న మాట్లాడుతూ కదిరి గ్రామ పొలంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరులో గతంలో లాగా, కూడా అధికారులు నాన్చుడు ధోరణిని అవలంబి స్తున్నారని ఆరోపిం చారు. భూ దొంగలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ ... ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం

### ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరసన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ ఎస్మా ప్రయోగించడం దుర్మార్గపు చర్యగా సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, ప్రతినిధులు శ్వేత నాగు, జ్యోతి మండిపడ్డారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారంతో 26 వ రోజుకు చేరింది. అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీలను అత్యవసర సేవలు కిందికి తీసుకొస్తూ జీ ఓ నెంబర్ 2 ను జారీ చేస్తూ ఎస్మా ప్రయోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేధమని ప్రభుత్వం ప్రకటించడం సరైన విధానం కాదని ఆక్రోశించారు. ఎస్మా ప్రయోగిస్తే తప్పకుండా విధుల్లో చేరాలని, లేదంటే విధుల్లో నుంచి తొలగిస్తామని ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్యగా విమర్శిం చారు. సమ్మె కాలానికి వేతనంలోనూ కోత విధించి సుమారు రూ 3 వేలు తగ్గించి రూ 8.050 జమ చేసినట్లు సమాచారం తెలపడం దారుణమన్నారు. ప్రభుత్వ ధోరణిని వ్యతిరేకిస్తూ ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో గాంధీ విగ్రహం వద్ద తమ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, యూనియన్ సభ్యులు నాగమణి, జ్యోతి, రంగమ్మ, ఝాన్సీ, లక్ష్మీబాయి, వరలక్ష్మి, నాగవేణి, సరస్వతి, తులసి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు దివంగత జగ్జీవన్ రాం విగ్రహా ఆవిష్కరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని స్థానిక గడియార స్తంభం, దివంగత వైయస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని రేపు ( సోమవారం ) ఆవిష్కరించనున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యం. రాజు, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ విగ్రహావిష్కరణ వివరాలను వెల్లడించారు. దివంగత ఉప ప్రధాని విగ్రహ ఆవిష్కరణ రేపు ఉదయం 10.30 గంటలకు గడియార స్తంభం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచు పెర్రర్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ హాజరవుతున్నట్లు చెప్పారు. విగ్రహావిష్కరణ కు నియోజకవర్గ స్థాయి నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌరవ అధ్యక్షులు ఎం గంగాధర్, తాలూకా అధ్యక్షులు జె. చెన్నప్ప, తాలూకా కార్యదర్శి కౌకుంట్ల సురేష్, నాయకులు వెలుగొండ ఓబన్న, రాయం పల్లి వెంకటేష్, ఎం రామాంజనేయులు, ఎం మల్లికార్జున, ఎం మల్లప్ప, ఎం రామన్న తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురంలో ఘనంగా జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవ దృశ్యాలు

















































## అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగం కక్ష సాధింపు చర్యనే

### ఎంఈఎఫ్ జాతీయ ఆదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధన కోసం గత కొన్నిరోజులుగా పోరాటాలకు చేస్తున్న అంగన్ వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దారుణమని ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.గ్రామీణ ప్రాంతాలో తల్లీబిడ్డల సంరక్షణ కోసం రేయింబవళ్ళు అందుబాటులో ఉంటూ పని చేస్తున్న అంగన్ వాడీల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైంది కాదన్నారు. ఇలాంటి చిరుద్యోగులపై ఎస్మా లాంటి అత్యంత కఠినాత్మక చర్యలు చేపట్టడం పాలకులకు మంచిది కాదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉద్యోగ వర్గాలను దూరం చేసుకోవడం వల్ల ప్రభుత్వానికే నష్టమన్నారు.గతంలో ప్రభుత్వ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించిన పాలక వర్గాలు కాలగర్భంలో కలిసిపోయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. తక్షణమే ఎస్మా ప్రయోగాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం భేషజాలకు వెళ్లకుండా అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం చేసిన చైతన్య స్కూల్ యాజమాన్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో గత నెల రోజుల నుండి భక్తుల ఆధ్వర్యంలో గురుస్వా ముల స్వామినాథరెడ్డి ప్రసాద్ కటింగ్ రాజా ఆదేశాల మేరకు భక్తాదుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అన్నదాన సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతున్నది అందులో భాగంగానే పామిడి పట్టణంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థ పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు అన్నదానం చేయించారు అనంతరం స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్నదానం చేస్తే చాలా మంచిదని తెలుసు ఎందుకంటే అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారు అయ్యప్ప దేవునితో సమానంగా అయ్యప్ప స్వామి అన్నదాన ప్రభువు అందుకోసమే అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తాదులు స్కూల్ యాజమాన్యం వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాచినేపల్లిలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ

**తనకల్లు, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రాచినేపల్లిలో తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల ఉమ్మడి మేనిఫెస్టో 6 గ్యారంటీలు ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభ్యున్నత కొరకు మహా శక్తి 18 ఏళ్ల పైబ డిన మహిళలకు 'ఆడ బిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు. 'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొ క్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. దీపం పథకం కింద ఏడాదికి ఉచి తంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబి డ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, యువగళం నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు.రైతన్న లకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలుప్రతి ఇంటికి శుద్ధి తాగు నీరు, ట్యాప్ కనెక్షన్ లాంటి పథకా లు తెలుగుదేశం పార్టీ అందించనున్నాదని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగాను కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ , జనసేన పార్టీ మండల కన్వీనర్ కెవి రమణ, రాచినేపల్లి మాజీ సర్పంచ్ గంగప్ప నాయుడు, మాజీ కన్వీనర్లు శంకర్ నాయుడు, రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, కొక్కంటి గిరిధర్ నాయుడు, మధుకర్ నాయుడు, జగదీష్ నాయుడు, సోంపాలెం నాగభూషణం, క్లస్టర్ ఇన్చార్జి పీజీ మల్లికార్జున జరిపిటి రవి, మల్లెపూల రవి, శ్రీధర్ రెడ్డి, జనసేన ఎంపీటీసీ అమర్ కార్తికేయ, కుట్టి రవి, కొట్టి రాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పెద్దపల్లి హరినాయక్, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, రెడ్డి ఖాన్, బాలప్ప, చిన్నప్ప, వి రమణ, యూత్ నాయకులు తోట కిషోర్ జిల్లా రవి, దస్తగిరి, బొట్టు రమణ, రవీందర్ రెడ్డి, సిద్ధా రెడ్డి, నారాయ ణస్వా మి, శివరాం, నరసిం హులు, సిద్ధప్ప, వెంకటరమణ, గంగు లప్ప నరసింహులు, ఓబులేసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**

వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా బుక్కరాయ సముద్రం జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం వికసిత్ భారత్ సంకల్ప బస్సు యాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న సంక్షేమ పథకాల స్టాల్స్ ను పరిశీలించారు.గవర్నర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, పీఎం సమాన్ నిధి, పీఎం ఆవాస్ యోజన, పీఎం విశ్వకర్మ యోజన ఇలా మరెన్నో పథకాల ద్వారా దేశ ప్రజలు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శింగనమల నియోజకవర్గంలో నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఇది ఒక అద్భుతమైన కార్యక్రమంగా చెప్పవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతమేరకు లబ్ధిచేకూర్చాయో తెలుసుకొనేందుకు, ప్రజలకు చేరువయ్యేందుకు ఇది తోడ్పడుతుందన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అందుకు ఉదాహరణే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయిలో మనం ఉండడం, ప్రతి విషయంలోను వారితో సమానంగా అభివృద్ధి చెందడం, అభివృద్ధి చెందిన దేశాలు కూడా మనవైపు చూసేలా



పరిపాలన సాగించడం ప్రధానమంత్రి నరేంద్రమోడీ గొప్పతనం అన్నారు. కరోనా సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దేశంగా ఖ్యాతి తెచ్చి పెట్టిన ఘనత మన ప్రధానమంత్రికి దక్కుతుందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడుతూ గ్రామ పరిపాలన వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్నారని ప్రశంసించారు. పక్క రాష్ట్రాలకు ఏపి రోల్ మోడల్ గా అభివృద్ధి చేసి చూపిస్తున్నారన్నారు.సంక్షేమ, అభివృద్ధి పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అత్యంత అద్భుతంగా అమలవుతున్నాయన్నారు. పథకాలు ప్రజలకు మరింత మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరవ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సలహాలు, సూచనలతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మరింత భరోసా కల్పించిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎంపీ తలారి రంగయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జేసీ కేతన్ గార్గ్, జిల్లా అధికారులు, మండల అధికారులు, లబ్ధిదారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

### - సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

**సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్**

పారిశుద్ధ్య కార్మికులు, డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు నాయకులు మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి అందులో పని చేస్తున్న కమిషనర్ ఉద్యోగులను మున్సిపల్ చైర్మన్ ను వైసిపి నాయకులను బయటకు పంపి తలుపులు మూసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ పర్మనెంట్ చేసే వరకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.



ఇప్పటికే పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో పట్టణంలో గుట్టలు గుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు సైతం విద్యుత్ దీపాలు త్రాగునీరు సరఫరా పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు గౌస్ మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, పెద్దన్న, గోవిందు, నరసింహులు, రామయ్య, ఇంజనీరింగ్ కార్మికులు రామదాసు, రమేష్, డ్రైనేజీ కార్మికులు నాగరాజు, నాగభూషణ, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.